

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ
తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం
సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 119 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శుక్రవారం 5 సెప్టెంబర్ 2025 | వెల : 4/-




- 30 వేల మంది పోలీసులతో బందోబస్తు
- భద్రత, రవాణా కోసం 160 గణేష్ యాక్షన్ టీమ్స్ ఏర్పాటు
- నిమజ్జనం కోసం 20 ప్రధాన చెరువులను, 72 కృత్రిమ కొలనులు ఏర్పాటు
- ఈ నెల 6న 50 వేల విగ్రహాలు నిమజ్జనానికి తరలి వస్తాయని అధికారుల అంచనా

హైదరాబాద్:
నగరంలో వినాయక నిమజ్జనానికి సర్వం సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. నగర వ్యాప్తంగా 303 కిలోమీటర్లు మేర గణేష్ శోభాయాత్రలు కొనసాగనున్నట్లు పేర్కొన్నారు. నిమజ్జనానికి సంబంధించి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. నగరంలో 13 కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు స్పష్టం చేశారు. 30 వేల మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు వివరించారు. భద్రత, రవాణా కోసం 160 గణేష్ యాక్షన్ టీమ్స్ ఏర్పాటు చేయబడ్డాయని అధికారులు వెల్లడించారు. నిమజ్జనం కోసం 20 ప్రధాన చెరువులను, 72 కృత్రిమ కొలనులను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. 134 క్రేన్లు, 259 మొబైల్ క్రేన్లు నిమజ్జన స్థలాల్లో సిద్ధంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. ప్రజల రక్షణ కోసం హుస్సేన్ సాగర్‌లో 9 బోట్లు కూడా సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. 200 మంది గజ ఈతగాళ్లను చెరువులు, కొలనుల వద్ద ఉంచినట్లు వెల్లడించారు. శానిటేషన్ కోసం 14,486 మంది సిబ్బందిని తీసుకున్నామని అన్నారు. నిమజ్జన యాత్ర మార్గాల్లో 56,187 విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసినట్లు స్పష్టం చేశారు. ఈ నెల 6న 50 వేల విగ్రహాలు నిమజ్జనానికి తరలి వస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే, ఖైరతాబాద్ - మిగతా3లో

# అన్ని శాఖల మధ్య సమన్వయం ఉండాలి

- శాఖల మధ్య సమన్వయంతోనే వరద నష్టాలను తగ్గించగలం
- ఎవరికి వారు ఉంటామంటే క్రైసిస్ మేనేజ్‌మెంట్ చేయలేం
- మరమ్మతులు, నిర్మాణాలు, తాత్కాలికం కాకుండా శాశ్వత ప్రాతిపదికన చేపట్టాలి
- ఎరువుల పంపిణీలోనూ సమన్వయలోపం వల్లే సమస్యలు వస్తున్నాయి
- యూరియా పంపిణీలో ముందుగా రైతులకు టోకెన్లు ఇచ్చి గందరగోళం లేకుండా చూడాలి



కామారెడ్డి
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనలో భాగంగా.. అధికారులతో సమీక్ష నిర్వహించారు. వరద నష్టం ఎక్కువగా జరగకుండా అప్రమత్తమై, సరైన సమయంలో స్పందించి చర్యలు చేపట్టిన అధికారులను ఆయన అభినందించారు. పరిపాలనా సౌలభ్యం కోసం వివిధ శాఖలను ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. క్రైసిస్ మేనేజ్మెంట్ సమయంలో శాఖల మధ్య సమన్వయం ఉండాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు వివిధ శాఖలతో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. సమస్య వచ్చినప్పుడు రాజకీయాలకు అతీతంగా మానవత్వంతో వ్యవహరించాలని ఆయన చెప్పుకొచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు పకడ్బందీగా అమలు చేయాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాబోయే 15 రోజుల్లో మరోసారి సమీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాకు సంబంధించి ఇంచార్జ్ మంత్రి సీతక్క ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తారని చెప్పారు. ప్రజా ప్రతినిధులు తమ నియోజకవర్గాలకు సంబంధించిన సమస్యలను సమీక్షలో సీతక్క దృష్టికి తీసుకురావాలని సూచించారు. నిబంధనల ప్రకారం కేంద్ర ప్రభుత్వం నుంచి రిలీఫ్ ఫండ్‌ను రాబట్టుకోవాలని చెప్పుకొచ్చారు. భవిష్యత్‌లో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా శాశ్వత ప్రణాళికలు రూపొందించడానికి అధికారులు కృషి చేయాలని సీఎం వివరించారు. - మిగతా3లో

# అదేం సీక్రెట్ కాదు..



- మోదీతో కారులో సంభాషణపై పుతిన్ ఆసక్తికర వ్యాఖ్యలు
- అలాస్కాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో జరిగిన చర్చల గురించి మోదీకి వివరించాను
- ఉక్రెయిన్‌తో యుద్ధం ముగించే అంశంపై ట్రంప్, పుతిన్‌లు ఇటీవల అలాస్కాలో సమావేశమయిన సంగతి తెలిసిందే
- ట్రంప్‌తో తన సంభాషణ బ్రోకెన్ ఇంగ్లీష్‌లోనే జరిగింది



## మీరు అంతర్గత కలహాలకు చెక్ పెడితే అధికారం మనదే

- కూటమి గెలుపే లక్ష్యంగా పనిచేయండి
- బీజేపీ నేతలకు అమిత్‌షా దిశానిర్దేశం
- కూటమి బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై అమిత్‌షా రాష్ట్ర నాయకుల అభిప్రాయాలను తెలుసుకున్నట్లు సమాచారం

# తమకు బీఆర్ఎస్‌కు ఎలాంటి స్నేహం లేదు

- ఎంపీ డీకే అరుణపై మంత్రి వాకిటి శ్రీహరి ఫైర్..
- కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అక్రమాలపై ప్రభుత్వం కేసును సీబీఐకి అప్పగించిందని
- బీజేపీకి, బీఆర్ఎస్‌కు ఎలాంటి సంబంధం ఉందో పార్లమెంట్ ఎన్నికల ఫలితాలలో బట్టబయలయ్యింది



మహబూబ్ నగర్
కాళేశ్వరం అవినీతిపై ఎంపీ డీకే అరుణ చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర మత్స్య, క్రీడల శాఖల మంత్రి వాకిటి శ్రీహరి ఖండించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అక్రమాలపై ప్రభుత్వం కేసును సీబీఐకి అప్పగించిందని తెలిపారు. డీకే అరుణ బీఆర్ఎస్‌ను కాపాడేందుకు సీబీఐకి అప్పగించారని ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. తమకు బీఆర్ఎస్‌కు ఎలాంటి స్నేహం లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన గురువారం మీడియాతో మాట్లాడారు.. అయితే.. బీజేపీకి, బీఆర్ఎస్‌కు ఎలాంటి సంబంధం ఉందో పార్లమెంట్ ఎన్నికల ఫలితాలలో బట్టబయలయ్యిందని మంత్రి వాకిటి శ్రీహరి ఆరోపించారు. - మిగతా3లో

# ఆచితూచి కవిత అడుగులు



- సాధారణంగా ఒక కీలక నాయకురాలిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తే కచ్చితంగా పార్టీ అధ్యక్షుడు.. కార్యనిర్వాహక అధ్యక్షుడు సంతకం చేయాల్సి ఉంటుంది
- కానీ అవి లేకుండా సోమా భరత్ కుమార్, తక్కెళ్ళపల్లి రవీంద్రరావు సంతకాలు మాత్రమే అందులో ఉన్నాయి
- వారిద్దరు కూడా పార్టీకి కార్యదర్శులుగా ఉన్నారు
- తనను సస్పెండ్ చేస్తూ లేఖ విడుదల చేసిన భారత రాష్ట్ర సమితి పై కవిత ఆగ్రహం వ్యక్తం చేయొచ్చు
- ఇది చెల్లదంటూ పేర్కొనవచ్చు. కానీ అలాంటి పని కవిత చేయలేదు
- పైగా భారత రాష్ట్ర సమితి అధిష్టానం దారి తప్పినప్పటికీ.. తను మాత్రం పకడ్బందీ విధానాలతోనే బయటకు వచ్చారు.

హైదరాబాద్
హడావిడిగా కవితపై గులాబీ పార్టీ సస్పెన్షన్ వేటు విధించింది. సాధారణంగా ఒక కీలక నాయకురాలిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తే కచ్చితంగా పార్టీ అధ్యక్షుడు.. కార్యనిర్వాహక అధ్యక్షుడు సంతకం చేయాల్సి ఉంటుంది. కానీ అవి లేకుండా సోమా భరత్ కుమార్, తక్కెళ్ళపల్లి రవీంద్రరావు సంతకాలు మాత్రమే అందులో ఉన్నాయి. వారిద్దరు కూడా పార్టీకి కార్యదర్శులుగా ఉన్నారు. తనను సస్పెండ్ చేస్తూ లేఖ విడుదల చేసిన భారత రాష్ట్ర సమితి పై కవిత ఆగ్రహం వ్యక్తం చేయొచ్చు. ఇది చెల్లదంటూ పేర్కొనవచ్చు. కానీ అలాంటి పని కవిత చేయలేదు. పైగా భారత రాష్ట్ర సమితి అధిష్టానం దారి తప్పినప్పటికీ.. తను మాత్రం పకడ్బందీ విధానాలతోనే బయటకు వచ్చారు. పక్కాగా రాజీనామా చేశారు. భారత రాష్ట్ర సమితి ప్రాథమిక సభ్యత్వానికి ఆమె రాజీనామా చేశారు. ఆ లేఖను పార్టీ అధ్యక్షుడికి పంపించారు. శాసనమండలి సభ్యత్వానికి కూడా కవిత రాజీనామా చేశారు. స్పీకర్ ఫార్మేట్ లోనే రాజీనామా లేఖను పంపించారు.వాస్తవానికి పార్టీకి, - మిగతా3లో


## రాష్ట్రపతి కారుకు జీఎస్టీ మినహాయింపు?

- కొత్త వాహనం ఖరీదు రూ.3.66 కోట్లు
- రాష్ట్రపతి వాహనశ్రేణిని క్రమం తప్పకుండా అప్‌గ్రేడ్ చేస్తుంటారు
- భద్రతా కారణలరీత్యా వీటిల్లోకి విలాసవంతమైన, కస్టమ్ బుల్లెట్ ప్రూఫ్ వాహనాలను మాత్రమే తీసుకొంటారు.



# మీరు అంతర్గత కలహాలకు చెక్ పెడితే అధికారం మనదే

**చెన్నై:** తమిళనాడు బీజేపీలో అంతర్గత కలహాలకు చెక్ పెట్టి కూటమి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా రాష్ట్ర బీజేపీ నేతలకు దిశానిర్దేశం చేశారు. వచ్చే ఏడాది జరిగే అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకుని రాష్ట్ర రాజకీయ పరిస్థితులను వివరించేందుకు అమిత్‌షాతో రాష్ట్ర బీజేపీ నేతలు న్యూఢిల్లీలో బుధవారం భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఎన్డీయే కూటమిలో ఉన్న మిత్రపక్షాల సహకారంతో మరికొన్ని పార్టీలను కలుపుకుని కూటమి బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై అమిత్‌షా రాష్ట్ర నాయకుల అభిప్రాయాలను తెలుసుకున్నట్లు సమాచారం. వచ్చే ఏడాది జరిగే అసెంబ్లీ ఎన్నికల కోసం అన్ని పార్టీలు ఏర్పాట్లు ముమ్మరం చేయగా, అమిత్‌షా కూడా ఇప్పటికే రెండు సార్లు రాష్ట్రానికివచ్చి అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి, కూటమిలోని మిత్రపక్షాల నేతలతో సమావేశమై కూటమి ఖరారుచేసి వెళ్లారు. అమిత్‌షా ఇచ్చి ప్రోత్సాహంతో రాష్ట్ర బీజేపీ అన్ని జిల్లాల్లో బూత్ కమిటీలను పటిష్ఠం చేసేలా తిరునల్వేలిలో తొలి మహానాడును విజయవంతంగా నిర్వహించింది. మరోవైపు అన్నాడీఎంకే-




బీజేపీ కూటమి విజయం కోసం మాజీముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి చేపట్టిన రాష్ట్రవ్యాప్త పర్యటన దాదాపు 50 శాతానికి పైగా పూర్తయ్యింది.

ఈ కూటమిని ఎలాగైనా చీల్చేందుకు ఇండియా కూటమిలోని రాష్ట్రనేతలు బీజేపీకి వ్యతిరేకంగా ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఎన్నికల్లో ఓటు చోరీ జరుగుతోందంటూ కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ చేపట్టిన పోరాటాలకు అధికార డీఎంకే మద్దతు తెలియజేయడంతో పాటు ముఖ్యమంత్రి స్టాలిన్ కూడా బిహార్‌లో జరిగిన ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు. దీని వలన రాష్ట్రంలో బీజేపీ కూటమికి వ్యతిరేకంగా చేపడుతున్న ప్రచారాన్ని తిప్పికొట్టడం ఎలా? కూటమిని మెజారిటీ సీట్లలో గెలిపించేందుకు వ్యవహరించాల్సిన తీరు, ఓటర్లను ఆకట్టుకునేలా సాగించాల్సిన ప్రచార యుక్తి, బూత్ కమిటీల పనితీరు.. తదితర అంశాలపై రాష్ట్ర బీజేపీ నేతలకు అమిత్‌షా మెళుకువలు నేర్పినట్లు సమాచారం. బీజేపీ నేతల్లో ఏర్పడిన అభిప్రాయభేదాలను పక్కనబెట్టి పార్టీ ఓటు బ్యాంకు పెంచే దిశగా కృషిచేయాలని బీజేపీ శ్రేణులకు ఆయన సూచనలిచ్చినట్లు తెలిసింది. అమిత్‌షా ఆహ్వానం మేరకు న్యూఢిల్లీలో జరిగిన ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్, మాజీ అధ్యక్షురాలు తమిళిసై సౌందంరాజన్, సీనియర్ నాయకులు హెచ్.రాజా, కేశవ వినాయగం, బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి అరవింద్‌మేనన్, కో-ఇన్‌ఛార్జి డాక్టర్ పొంగులేటి సుధాకర్‌రెడ్డితో పాటు పలువురు ముఖ్యనేతలు హాజరు కాగా, అన్నామలై ఈ సమావేశంలో పాల్గొనలేదని బీజేపీ వర్గాలు తెలిపాయి.

## జాతీయ రహదారి 2ను తెరిచేందుకు కుకీలు అంగీకారం..

# మణిపూర్‌లో శాంతికి ఊతం

**ఇంఫాల్:** మణిపూర్‌లోని కీలకమైన జాతీయ రహదారి-2ను తిరిగి తెరిచేందుకు కుకీలు అంగీకరించారు. ఆ రాష్ట్ర జీవనాధారమైన ఈ జాతీయ రహదారిని ప్రయాణికులు, సరుకు రవాణా కోసం తెరిచేందుకు కుకీ, జోమి తెగలకు చెందిన సామూహిక వర్గం నిర్ణయించింది. ప్రధాని మోదీ త్వరలో మణిపూర్‌ను సందర్శించే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. ఈ నేపథ్యంలో జాతీయ రహదారి 2లో స్వేచ్ఛా కదలికలకు అనుమతిస్తామని చురాచంద్‌పూర్‌కు చెందిన కుకీ జో కౌన్సిల్ ఇచ్చిన హామీని కేంద్ర హెూం వ్యవహారాల మంత్రిత్వ శాఖ గురువారం ధృవీకరించింది. మణిపూర్‌లోని రెండు డజన్లకు పైగా ఉన్న కుకీ, జోమి, హ్మార్ తిరుగుబాటు గ్రూపులకు చెందిన రెండు సంయుక్త సంస్థలతో వివాదాస్పదమైన సస్పెన్షన్ ఆఫ్ ఆపరేషన్స్ (ఎస్‌వోఎస్) ఒప్పందాన్ని పునరుద్ధరించినట్లు ప్రకటించింది. కాగా, మణిపూర్ ప్రాదేశిక సమగ్రతకు భంగం వాటిల్లకుండా శాశ్వత శాంతి, స్థిరత్వాన్ని తీసుకురావడానికి చర్చల పరిష్కారం అవసరమని కుకీ తిరుగుబాటు గ్రూపులు, కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం భావించాయి. ఈ నేపథ్యంలో గురువారం ఢిల్లీలో జరిగిన త్రైపాక్షిక సమీక్షా సమావేశంలో ఈ మేరకు కొత్త ఒప్పందంపై సంతకం చేశారు. మరోవైపు కీలకమైన జాతీయ రహదారి మార్గంలో శాంతి కోసం భద్రతా దళాలతో కలిసి పనిచేస్తామని కుకీ-జో



కౌన్సిల్ పేర్కొంది. తమ శిబిరాలను సంఘర్షణ ప్రాంతాల నుంచి దూరంగా తరలించడానికి అంగీకరించింది. అలాగే సమీపంలోని సీఆర్పీఎఫ్ లేదా బీఎస్ఎఫ్ శిబిరాలకు ఆయుధాలను తరలించేందుకు కూడా ఒప్పందం కుదిరింది. దీంతో జాతుల ఘర్షణలతో అల్లాడిన మణిపూర్‌లో ఈ కొత్త ఒప్పందం శాంతికి ఊతమియ్యనున్నది.

# 'భారత్‌పై టారిఫ్ విధించకపోతే అమెరికా అంతమే'.. సుప్రీంకోర్టులో ట్రంప్

**వాషింగ్టన్:** ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధాన్ని ఆపి.. ఇరు దేశాల్లో మధ్య శాంతిని నెలకొల్పేందుకు తాను భారత్‌పై టారిఫ్‌లు విధించినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశ సుప్రీంకోర్టుకు తెలిపారు. సుంకాలు విధించడం వల్లే దేశం ఆర్థికంగా ముందంజలో ఉంది.. లేదంటే అంతం అవుతుందని బదులిచ్చారు. భారత్‌తో పాటు ప్రపంచంలో పలు దేశాలపై 1977 ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ ఎకనామిక్స్ పవర్స్ యాక్ట్ నిబంధనలకు మించి ఎక్కువ మొత్తంలో టారిఫ్‌లు విధించడాన్ని క్రిందికోర్టు తప్పుబట్టింది. దీంతో ఆ కేసు సుప్రీంకోర్టులో విచారణకు వచ్చింది. టారిఫ్‌లపై ట్రంప్ ప్రభుత్వం తరుపున సొలిసిటర్ జనరల్ జాన్ సౌర్ తన వాదనల్ని వినిపిస్తున్నారు. తనవాదనల్లో ఉక్రెయిన్‌లో శాంతి కోసం మా ప్రయత్నాల్లో కీలకమైన అంశం. ఉక్రెయిన్‌లో రష్యా యుద్ధం కొనసాగడానికి కారణం భారత్. భారత్.. రష్యా నుంచి చమురును కొనుగోలు చేస్తుంది. అమ్మకాల



ద్వారా వచ్చిన నిధుల్ని యుద్ధం కోసం ఖర్చు పెడుతున్నారు. ఇది ఏమాత్రం సమంజసం కాదు. అందుకే రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకుగాను భారత్‌పై సుంకాలు విధించాం. ఇప్పుడీ టారిఫ్‌ల విషయంలో ఏమాత్రం వెనక్కి తగ్గించినా ఆర్థికంగా అమెరికాకు మరింత నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. సుంకాలతో అమెరికా ధనిక దేశం. సుంకాలు లేకపోతే పేద దేశం. ఇప్పటికే దేశాలపై సుంకాల్ని ఉపసంహరించుకుంటే దేశ రక్షణ-పారిశ్రామిక రంగం బలహీనపడుతుంది. వార్షిక వాణిజ్య లోటులో 1.2 ట్రిలియన్ల డాలర్ల వరకు నష్టం వాటిల్లుతుంది. కొనసాగుతున్న విదేశీ చర్చలపై అనిశ్చితి నెలకొంటుందని' అది వాదించింది. సుంకాల కారణంగా..ఆరు ప్రధాన వాణిజ్య భాగస్వాములు, 27 యూరోపియన్ యూనియన్ దేశాలతో కుదుర్చుకున్న ఫ్రేమ్‌వర్క్ ఒప్పందాలు అమెరికాను ప్రపంచ స్థానాన్ని బలోపేతం చేస్తుందని పేర్కొంది. ఏడాది క్రితం అమెరికా అంతమైన దేశం. మరి ఇప్పుడు.. వ్యాపారం చేస్తూ లాభాల్ని అర్జించిన దేశాలు చెల్లించే ట్రిలియన్ల డాలర్ల టారిఫ్‌ల కారణంగా.. అమెరికా మళ్ళీ అన్నీ రంగాల్లో బలమైన, ఆర్థికంగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటుందని తెలిపింది. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు తీర్పును వాయిదా వేసింది.

## వారు జట్టు కడుతున్నారు.. సిద్ధంగా ఉండండి పెంటగాన్‌కు ట్రంప్ ఆదేశాలు

ఇంటర్నెట్‌డెస్క్: చైనా అధినేత జిన్‌పింగ్ రష్యా అధ్యక్షుడు పుతిన్ ఉత్తరకొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ ఒకే వేదికపై కనిపించడం అమెరికా అగ్రనేత ట్రంప్‌ను కలవరపాటుకు గురిచేసింది. అవసరమైతే చైనా, రష్యాలను అడ్డుకొనేందుకు సిద్ధంగా ఉండాలని పెంటగాన్‌ను ఆయన ఆదేశించారు. అమెరికా సేనల్లో భారీస్థాయిలో మార్పులు చేయాలని సూచించారు. అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ ఓ ఛానల్‌తో మాట్లాడుతూ తనకు ట్రంప్ నుంచి ఈమేరకు ఆదేశాలు వచ్చినట్లు అంగీకరించారు. మిలిటరీలో భారీ పునర్ వ్యవస్థీకరణను చేపట్టనున్నట్లు వెల్లడించారు. అదేమీ యుద్ధం కోరుకుంటూ చేసేది కాదని వివరణ ఇచ్చారు. చైనా, రష్యా మరేదైనా దేశం విషయంలో తమ పాలసీ స్పష్టంగా ఉంటుందని పేర్కొన్నారు. నిన్న బీజింగ్‌లో విక్టరీ డే పరేడ్ సందర్భంగా చైనా ఆయుధ ప్రదర్శన అనంతరం ట్రంప్ తీవ్ర ఆరోపణలు చేశారు. చైనా, ఉత్తర కొరియా, రష్యా దేశాలు అమెరికా కు వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నాయన్నారు. కానీ, అవి ఎటువంటివో మాత్రం ఆయన వెల్లడించలేదు. చైనాను విదేశీ పాలకుల నుంచి విడిపించడంలో అమెరికా కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. ఆ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమెరికన్ సైనికులను జిన్‌పింగ్ గుర్తిస్తారా, లేదా అనేది పెద్ద ప్రశ్న అని ట్రంప్ పేర్కొన్నారు.

# దీదీ ఘాటు వ్యాఖ్యలతో రణరంగంగా బెంగాల్ అసెంబ్లీ

బీజేపీ ఎమ్మెల్యేల జై శ్రీరాం నినాదాలతో, అరుపులతో, ఈడ్చివేతలతో పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ రణరంగాన్ని తలపించింది. ప్రతిపక్షంపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర విమర్శలు చేయగా.. అడ్డుకునేందుకు వాళ్లు తీవ్రంగా ప్రయత్నించారు. ఈ క్రమంలో పరిస్థితి అదుపు తప్పడంతో మార్షల్స్ సాయంతో బీజేపీ ఎమ్మెల్యేలను స్పీకర్ బయటకు పంపించేశారు. బీజేపీపై మమతా బెనర్జీ తీవ్ర విమర్శలు.. ప్రతిపక్ష బీజేపీ ఆందోళనలతో బెంగాల్ అసెంబ్లీ గురువారం అట్టుడికిపోయింది. ఇతర రాష్ట్రాల్లో బెంగాలీ వలస కూలీల పై జరుగుతున్న దాడులను ఖండిస్తూ టీఎంసీ ప్రభుత్వం ఓ తీర్మానం ప్రవేశపెట్టింది. అయితే ఈ తీర్మానంపై ప్రసంగిస్తూ.. సీఎం మమతా బెనర్జీ తీవ్ర వ్యాఖ్యలే చేశారు. బీజేపీని బెంగాల్ వ్యతిరేక పార్టీగా అభివర్ణించిన ఆమె.. ఓట్ల చోరీతో అతిపెద్ద దోపిడీకి పాల్పడిందని ఆరోపించారు. పార్లమెంట్‌లోనూ టీఎంసీ ఎంపీలను సీఐఎస్ఎఫ్ బలగాలను ఉపయోగించి ఏ విధంగా వేధించారో అంతా చూశారని అన్నారామె. బెంగాలీలను మోదీ, అమిత్ షాలు వేధిస్తున్నా రని ఆగ్రహం వ్యక్తం చేశారామె. "బీజేపీ అవినీతి పార్టీ. ఓట్ల దొంగ. అతిపెద్ద దోపిడీ పార్టీ. బీజేపీ నుంచి బెంగాల్‌ను, దేశాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉంది అని ఆమె ప్రసంగించారు. ఆ సమయంలో బీజేపీ ఎమ్మెల్యేలు "జై శ్రీరాం" నినాదాలతో ఆమె ప్రసంగానికి అడ్డు తగిలారు. దీంతో ఆమె మరింత స్వరం పెంచారు. "రాసిపెట్టుకోండి. బెంగాల్ అసెంబ్లీలో బీజేపీకి ఒక్క ఎమ్మెల్యే కూడా లేకుండా పోతాడు. మీరు చేసే రాజకీయాలకు.. అధికార పీఠం నుంచి ప్రజలు మిమ్మల్ని దించేస్తారు. మోదీ షా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కుప్పకూలడం ఖాయం" అని అన్నారామె. బీజేపీ ఎమ్మెల్యేల ప్రవర్తన అన్‌పార్లమెంటరీగా ఉందన్న ఆమె.. బీజేపీ పాలిత



రాష్ట్రాల్లోనే బెంగాలీలపై దాడులు జరుగుతున్నందున అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఈ తరుణంలో.. బీజేపీ సభ్యులు మరింతగా ఊగిపోయారు. టీఎంసీ సభ్యులతో వాగ్వాదానికి దిగడంతో ఒకరినొకరు తోసేసుకున్నారు. దీంతో.. చీఫ్ విప్ డాక్టర్ శంకర్ ఘోష్ సహా బీజేపీ ఎమ్మెల్యేలను ఇవాళ్టి సెషన్ నుంచి స్పీకర్ సస్పెండ్ చేశారు. అయితే.. ఆయన బయటకు వెళ్లేందుకు నిరాకరించడంతో మార్షల్స్ సాయంతో బయటకు బలవం తంగా పంపించేశారు. ఈ క్రమంలో ఆయన స్పృహ కోల్పో వడంతో ఆస్పత్రికి తరలించారు. మరోవైపు.. ఈ పరిణామం తో ప్రతిపక్ష నేత సువేందు అధికారి హుటాహుటిన అసెంబ్లీ వద్దకు చేరుకున్నారు. మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు. టీఎంసీ కేడర్‌ను గూండాలుగా అభివర్ణించారు. టీఎంసీ గూండాలు శంకర్ ఘోష్‌పై భౌతిక దాడికి పాల్పడ్డారని ఆరోపించారాయన. మమతా బెనర్జీనే అతిపెద్ద దొంగ అని అన్నారు. ఇదిలా ఉంటే.. బెంగాల్ అసెంబ్లీ స్పెషల్ సెషన్ కార్యకలాపాలకు అడ్డుతగిలారని సువేందు అధికారిని ఇదివరకే సభ నుంచి సస్పెండ్ చేశారు.

## భారీ గణనాథుని లడ్డును రూ.26 వేలకు కైవసం చేసుకున్న గ్రామ యువకుడు




**నిజాంపేట,సెప్టెంబర్04(సూర్యరేఖ)** మండల కేంద్రంలో వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ గణనాథుని లడ్డును రూ.26 వేలకు గ్రామానికి చెందిన మావురం బొట్టు రాజు కైవసం చేసుకోవడం జరిగింది.ఉత్సవ కమిటీ సభ్యులు తొమ్మిది రోజులపాటు పూజలు అందుకున్న లడ్డును అందించారు.వారి కుటుంబ సభ్యులకు ఆవిగ్నేశ్వరుని కృపా కటాక్షాలు ఉండాలన్నారు.అనంతరం భారీ వినాయకుని శోభాయాత్రగా తరలి స్థానిక మల్కాచెరువులో నిమజ్జన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్లు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలందించాలి

**భూపాలపల్లి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం**



**జయశంకర్ భూపాలపల్లి** ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేసే డాక్టర్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలందించాలని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన సౌకర్యాలు కల్పించడం, ఖాళీగా ఉన్న సిబ్బంది నియామకానికి చర్యలు తీసుకుంటామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఆసుపత్రి పర్యవేక్షకులు, వైద్య కళాశాల ప్రిన్సిపాల్, వైద్య సిబ్బందితో సౌకర్యాలు కల్పన, సిబ్బంది నియామకం, మెరుగైన వైద్య సేవలకు అధునాతన పరికరాలు ఏర్పాటు తదితర అంశాలపై ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... వైద్యులు నిబద్ధతతో పనిచేస్తేనే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని తద్వారా జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతులు వస్తాయన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ అత్యంత ప్రధానమని స్పష్టం చేశారు. 24 గంటలు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వైద్య రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి అవసరమైన సిబ్బంది నియామకానికి, పరికరాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆసుపత్రిలో నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. మహారాష్ట్ర నుండి ప్రజలు వైద్య సేవలకు వస్తుంటారని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రి సేవలపై ప్రజలకు నమ్మకం కలిగేలా సేవలు అందించాలని ఆసుపత్రిలో ఉన్న సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. ఆసుపత్రిలో పారిశుధ్యం, క్లీనింగ్ బాగా లేదని అన్నారు. మురుగు నీరు నిల్వలు లేకుండా డ్రైనేజీ పనులు చేపట్టి నీళ్లు బయటికి పంపేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. సేవలకు ప్రజలు పెద్దఎత్తున వస్తున్నందున శానిటేషన్ పనులు నిర్వహణకు అదనపు పారిశుధ్య సిబ్బందిని నియమిస్తామని తెలిపారు. సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించేందుకు అవసరమైన సిబ్బంది నియామకానికి కావలసిన విభాగాల ప్రత్యేక వైద్యులను నియమిస్తామని తెలిపారు. ఇప్పటికే సి.ఎస్.ఆర్ నిధుల ద్వారా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రత్యేక చొరవతో సి.టి స్కాన్ మిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని త్వరలోనే సి.టి స్కాన్ మిషన్ ను ప్రారంభించి రోగులకు సేవలు అందుబాటులోకి తెస్తామని అన్నారు.

## సెయింట్ ఆన్స్ ఇంక్యూబేషన్ ఫౌండేషన్ ప్రారంభించిన మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్:** మెహదీపట్నం సెయింట్ ఆన్స్ కాలేజ్లో సెయింట్ ఆన్స్ ఇంక్యూబేషన్ ఫౌండేషన్ (ాంఎఈ) ను రాష్ట్ర మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సెయింట్ ఆన్స్ సూపీరియర్ జనరల్, స్కూల్స్ ు కాలేజెస్ అధ్యక్షురాలు రెవ. మదర్ జనరల్ అంతోనమ్మ రిబ్బన్ కట్ చేసి వేడుకను ఆరంభించారు. గౌరవ అతిథి ప్రొఫెసర్ గడ్డం నరేష్ రెడ్డి (ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ మరియు వాణిజ్య విభాగ డీన్, ఎఅఎచిజ) ాంఎఈ లోగోను ఆవిష్కరించగా, "స్టార్టప్ ప్రీమియర్ ఇన్నోలాంచ్" ను హైదరాబాద్ ప్రావిన్షియల్ సూపీరియర్ రెవ. సిస్టర్ డి. అన్ రోస్ ప్రారంభించారు. కాలేజ్ ప్రిన్సిపాల్ డా. సిస్టర్ ఎ. విజయ రాణి మాట్లాడుతూ, "ాంఎఈ ద్వారా విద్యార్థినులు, అధ్యాపకులు వ్యాపార రంగంలో కొత్త ఆలోచనలతో ముందడుగు వేసేందుకు ప్రోత్సాహం అందుతుంది" అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, "సెయింట్ ఆన్స్ కాలేజీ ఫర్ ఉమెన్లో ఇంక్యూబేషన్ సెంటర్ ప్రారంభోత్సవానికి రావడం ఎంతో ఆనందంగా ఉంది. ఈ కేంద్రం విద్యార్థినులకు మంచి శిక్షణను అందించి, ఉపాధితో పాటు స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తుంది. కాలేజీకి ఎప్పుడైనా అవసరమైతే ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుంది" అని తెలిపా రు. అలాగే, కాలేజీ ఔఅఅ విభాగం ఇచ్చే శిక్షణ, విద్యార్థినులకు అందిస్తున్న ప్రోత్సా హాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ నిపుణులు, ఇంక్యూబేషన్ సెంటర్ కన్వీనర్ డా. సుమ రెడ్డి, కో-కన్వీనర్ నీరజతో పాటు పలువురు పాల్గొన్నారు


## వందేళ్లలో ఎప్పుడూ రానంత వరద వచ్చింది

**ప్రభుత్వం మిమ్మల్ని కచ్చితంగా ఆదుకుంటుంది**

**కామారెడ్డి :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం కామారెడ్డి జిల్లా వరద ప్రాంతాల్లో పర్యటించారు. స్థానికులతో మాట్లాడారు. సీఎం మాట్లాడుతూ వందేళ్లలో ఎప్పుడూ రానంత వరద వచ్చింది. ప్రభుత్వం మిమ్మల్ని కచ్చితంగా ఆదుకుంటుంది. మీ ఎమ్మెల్యే మదన్ మోహన్ మీకు అండగా నిలిచి ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరగకుండా చూశారని అన్నారు. కష్టం వచ్చినపుడు అండగా ఉండే వాడే నాయకుడు. మీకు అండగా ఉండి ఎమ్మెల్యే అడ్డుకున్నారు. కష్టాల్లో ఉన్నపుడు ప్రజలకు తోడుగా ఉండాలని నాయకులకు సూచిస్తున్నా. వరదలకు మైనర్, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు దెబ్బతిన్నాయి . పోచారం ప్రాజెక్టు వరదలకు తట్టుకుని నిలబడి మిమ్మల్ని కాపాడింది. తక్షణమే తాత్కాలిక మరమ్మతులు చేశాం. ప్రత్యక్షంగా మీ కష్టాలను, జరిగిన నష్టాలను చూడటానికే ఇక్కడకు వచ్చాం. శాశ్వత పరిష్కారం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించాం.

# గణనాధుని నవరాత్రుల్లో పాల్గొన్న రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పి.కార్తీక్ రెడ్డి





**రాజేంద్రనగర్,సెప్టెంబర్04(సూర్యరేఖ)** గణనాధుని నవరాత్రుల్లో భక్తులందరితో కలిసి పాల్గొని స్వామివారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి అన్నారు. మైలార్ దేవ్ పల్లి డివిజన్ లోని వివిధ గణేశుని మండపాల్లో విఘ్నేషున్ని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాముయాదవ్,అక్కెం రఘుయాదవ్,డి.రమేష్ ముదిరాజ్,గుమ్మడి కుమార్,రాజేష్ యాదవ్,మైసిరెడ్డి,ఉప్పల్ శ్రీను నరేష్ యాదవ్,ఈర్లపల్లి ప్రవీణ్,కొంపల్లి జగదీష్ గోదా బాల్ రాజ్ యాదవ్,రాజు ఆప్కో సింహాద్రి చికెన్ రాజు,సంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,మహేష్ సరిత భూదేవి,జె.సునీల్,రిషి రాజకుమార్ శ్రీనాథ్ మధుచారి,మహేష్,మైలార్ దేవ్ పల్లి డివిజన్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# హృదయ చికిత్సలో రెనోవా హాస్పిటల్స్ అరుదైన విజయం



**రాజేంద్రనగర్,సెప్టెంబర్04(సూర్యరేఖ)** హృదయ చికిత్సలో రెనోవా హాస్పిటల్స్ రోజురోజుకు అనేక విజయాలను సాధిస్తుంది.అందులో భాగంగా అరుదైన హృదయ శస్త్రచికిత్స విజయవంతమైంది.74 ఏళ్ల రోగి వెంట్రిక్యులర్ టాకికార్డియాతో ఆస్పత్రికి రాగా,పరీక్షల్లో తీవ్రమైన ఏఒర్టిక్ స్టెనోసిస్ ఉన్నట్లు గుర్తించారు.రోగి అధిక శస్త్రచికిత్స ప్రమాదం ఉందని వైద్యులు శస్త్రచికిత్సకు బదులుగా టీఏవీఆర్ పద్ధతిని ఎంచుకున్నారు. ఈ మినిమలీ ఇన్వేసివ్ టెక్నిక్ ద్వారా కాథెటర్ సహాయంతో వాల్వ్ మార్పు చేసి శస్త్రచికిత్స అవసరం లేకుండానే రోగి ఆరోగ్యాన్ని కాపాడారు.దీని వల్ల తక్కువ కోలుకునే సమయం,మెరుగైన జీవన ప్రమాణాలు లభిస్తాయని వైద్యులు తెలిపారు.ఈ విజయవంతమైన ప్రొసీజర్‌ను డాక్టర్ షోయబ్ అహ్మద్ నేతృత్వంలో నిర్వహించగా,ప్రెస్ మీట్‌లో డాక్టర్ నగేష్,డాక్టర్ శివకుమార్ కూడా పాల్గొన్నారు.ప్రస్తుతం రోగి ఆరోగ్యంగా కోలుకుంటున్నారని ఆసుపత్రి ప్రతినిధులు వెల్లడించారు.

## ఉద్యాన కళాశాల ఆధ్వర్యంలో మహిళా రైతులకు రెండవ రోజు శిక్షణ కార్యక్రమం..



**రాజేంద్రనగర్,సెప్టెంబర్04(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శ్రీకొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం,ముల్కనూరు సహకార గ్రామీణ పరపతి,మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్,ల సంయుక్త ఆధ్వర్యంలో 40 మంది మహిళా రైతులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రెండవ రోజు సేంద్రియ వ్యవసాయం,వివిధ వ్యవసాయ ఉద్యాన పంటలలో సమగ్ర యాజమాన్య పద్ధతులు,చీడపీడల నివారణల పద్ధతులపై అవగాహన కల్పించారు.ఆధునిక వ్యవసాయ పద్ధతులు,డ్రోన్ టెక్నాలజీ,పలు రకాల వ్యవసాయ ఉద్యాన రంగ సబ్సిడీ స్కీంల వివరాలు తెలియజేసి వాటిని వినియోగించుకుని వ్యవసాయ ఉద్యాన పంటల సాగులో ముందడుగు వేయాలని సూచించారు.పూల సాగుపై అవగాహన కల్పించి క్షేత్ర సందర్శనలో వారి సందేహాలను నివృత్తి చేశారు.మహిళా రైతులకు డ్రై ఫ్లవర్ టెక్నాలజీ వివరించి దానిద్వారా మరింత లబ్ధి చెందాలని సూచించారు. ఉద్యాన పంటలలో తేనెటీగల ప్రాముఖ్యత,తేనెటీగల పెంపకంపై అవగాహన కల్పించారు.దీంతో పాటు ఉద్యాన అధికారి ఐశ్వర్య ప్రభుత్వపరంగా అమలవుతున్న వివిధ స్కీంల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ,ఉద్యాన విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు డాక్టర్ ఆర్.ప్రీతంగౌడ్ డాక్టర్ పి.సతీష్,డాక్టర్ టి.కిరణ్ బాబు,డాక్టర్ జి.జ్యోతి,డాక్టర్ బి.అనిత కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# వేలంలో భారీ ధరలు పలికిన లడ్డూలు





**రాజేంద్రనగర్,సెప్టెంబర్04(సూర్యరేఖ)** వినాయకుడి లడ్డూను వేలంపాడలో దక్కించుకునేందుకు భక్తులు పోటీపడ్డారు. గురువారం రాత్రి జరిగిన వేలం పాటలలో కాటేదాన్ హనుమాన్ దేవాలయంలో నిర్వహించిన లడ్డు వేలం పాటలో గణేష్ నగర్ ప్రాంతానికి చెందిన ఉస్కెమూరి నిరంజన్ రూ.5.11 లక్షలకు పోటీపడి కైవసం చేసుకున్నాడు.లక్ష్మీగూడ బస్తీలోని శ్రీరామ భక్త భజన మండలి ఆధ్వర్యంలో హనుమాన్ టెంపుల్ లో ప్రతిష్టించిన గణపతి లడ్డును స్థానికుడు సందమోని రఘుపతి ముదిరాజ్ రూ.3.40 లక్షలకు ఉత్కంఠంగా జరిగిన వేలం పాటలో దక్కించుకున్నారు.కాటేదాన్ గణేష్ నగర్ మైసమ్మ దేవాలయంలో ప్రతిష్టించిన గణపతి లడ్డును మూడోసారి సంకురి జయప్రకాష్ రూ.2,25,000 లక్షలకు దక్కించుకున్నారు. లక్ష్మీగూడ బస్తీలోని కృషి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన విఘ్నేశ్వరుని లడ్డు స్థానిక వ్యాపారవేత ఆడికే అర్జున్ రూ.1.42 లక్షలకు దక్కించుకున్నారు.శివరాంపల్లి హనుమాన్ దేవాలయంలో ప్రతిష్టించిన గణపతి లడ్డును మందాడి వెంకటరమణారెడ్డి, స్వప్న దంపతుల పుత్రుడు అభినందన్ రెడ్డి రూ.1,10,000 లక్షలకు కైవసం చేసుకున్నారు.



## గణనాధుని ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి..

### రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి



**రాజేంద్రనగర్,సెప్టెంబర్04(సూర్యరేఖ)** గణనాధుని కరుణ,కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.గురువారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ బృందావన్ కాలనీలో డివిజన్ అధ్యక్షుడు గోదా పాండుయాదవ్ ఆధ్వర్యంలో పలు మండపాలను ఆయన సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డినగర్ మైలార్ దేవ్ పల్లిలో వినాయక నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా విఘ్నేశ్వరుడి ప్రత్యేక పూజ,అన్నదానంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బాలరాజు రావుల భాస్కర్,సుభాష్ బిరాదర్,నవారు మురళీధర్ రెడ్డి,సత్యం యాదవ్ ఉడుత లక్ష్మీ,నాగమణి,శ్రీకాంత్ రెడ్డి,చేనప్ప,సదానంద సంజయ్ మల్లికార్జున్,శివ,నారాయణ,విశాల్ వినయ్ యాదవ్,డివిజన్లోని ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణనాధులకు స్వాగతం పలికిన సందీప్ ముదిరాజ్




**రాజేంద్రనగర్,సెప్టెంబర్04(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో గణనాధుని వేడుకల్లో ప్రతి ఏడాది నిమజ్జన కార్యక్రమాలకు తమ వంతుగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని సందీప్ ముదిరాజ్ అన్నారు.ప్రతి యేడాది గణనాధుని నిమజ్జన వేడుకల్లో భాగంగా ఉప్పరపల్లి చౌరస్తాలో సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిమజ్జనానికి బయలు దేరుతున్న వినాయకులకు ఆయన ఘన స్వాగతం పలుకుతున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత నాలుగు సంవత్సరాలుగా స్వాగతం పలుకుతున్నామని,ఈ మేరకు తన స్నేహితులు ఎంతగానో సహకారం అందిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో విఠల్ శ్రీను ముదిరాజ్,అశోక్ రెడ్డి,మోహన్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి,కర్ణాకర్ రెడ్డి మల్లేష్ చారి,విజయ్ యాదవ్,సుధాకర్ రెడ్డి,వెంకటేష్,మహిచరణ్ గౌడ్, శివకుమార్,శ్రీనివాస్ రెడ్డి,చంద్రగౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల పోటీలో సిపిఐ



**నారాయణఖేడ్,సెప్టెంబర్4(సూర్య రేఖ) :** స్థానిక సంస్థ ఎన్నికల్లో సిపిఐ పార్టీ పోటీలో ఉంటుందని నారాయణఖేడ్ డివిజన్ కార్యదర్శి యన్ ఆనంద్ అన్నారు.గురువారం సిపిఐ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పార్టీ నారాయణఖేడ్ డివిజన్ కార్యదర్శి యన్ ఆనంద్ మాట్లాడుతూ.. నిరంతరం కార్మిక కష్టజీవులు కోసం యువత పక్షాన ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ అణగారిన వర్గాల పక్షాన గాళ్ళమెత్తేది కమ్యూనిస్టు పార్టీ ఎర్రజెండా సీపీఐ అన్నారు.ఇంతకాలం పోరాటాలు ధర్నాలు,రాస్తారోకోలు మాత్రం కాకుండా రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలని జిల్లా పార్టీ నిర్ణయం మేరకు ఈసారి పోటీలో ఉండాలని నారాయణకేడ్ కార్యకర్తలు,నాయకులు ఆవేశంలో చర్చించారు.మనకున్న శక్తి మెరకు సాధ్యమైనంత వరకు అన్ని మండలాలు,జడ్పిటిసి స్థానాలకు,సాధ్యమైనంత వరకు ఎంపిటిసి స్థానాలకు కచ్చితంగా పోటీలో నిలవాలని కార్యకర్తలకు సూచించారు.గెలుపోటములు సహజం అయితే ఎర్రజెండా పార్టీని ప్రతి గుడిసెకు ప్రతి వాడకు తీసుకెళ్లే విధంగా ప్రచారం నిర్వహించడానికి ఈ ఎన్నికలు దోహదపడతాయన్నారు.మనం శక్తిని మరిచిపోయి పనిచేస్తున్నాం,మనకున్న వ్యక్తులు చాలా ప్రాముఖ్యమన్నారు.రిజర్వేషన్ కేటాయించిన అనంతరం అభ్యర్థులను కూడా కేటాయించుకోవడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో పార్టీ నాయకులు చిరంజీవి,పుప్పాల అశోక్,సిహెచ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలోని నాలుగు గనులకు జాతీయస్థాయిలో ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులు

**కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు స్వీకరించిన సింగరేణి సీఎండీ**
**చక్కని పనితీరుతో మరిన్ని అవార్డులు సాధించాలని పిలుపునిచ్చిన సీఎండీ ఎన్ బలరామ్**

**మందమర్రి,సెప్టెంబర్4(సూర్యరేఖ)**పర్యావరణ హిత చర్యలు,సంక్షేమం,సౌకర్యాల కల్పనలో ఉత్తమ కంపెనీగా ఉన్న సింగరేణి సంస్థ గత ఆర్థిక సంవత్సరానికి జాతీయస్థాయిలో 4 బొగ్గు గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్ ను సాధించి తన ప్రతిభను మరోసారి చాటుకుంది.గురువారం ముంబయిలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి చేతుల మీదుగా సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్ బలరామ్ ఈ అవార్డులను అందుకున్నారు.ప్రతిష్టాత్మక ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులను అందుకున్న గనులలో రామగుండం-3 ఏరియాకి చెందిన ఆర్ జి ఓ సి-1 ఎక్స్ టెన్షన్,ఇల్లందు ఏరియాకి చెందిన జే కే-5 ఓసి,భూగర్భగనుల్లో శ్రీరాంపూర్ ఏరియాకి చెందిన ఆర్కే-6 గని,ఆర్కే న్యూటెక్ గనులు ఉన్నాయి.కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారు ప్రతీ ఏడాది దేశంలో అత్యుత్తమ గనులకు స్టార్ రేటింగ్ ను ఇస్తూ అత్యుత్తమ స్టార్ రేటు సాధించిన గనుల యాజమాన్యాలను అభినందిస్తూ అవార్డులను అందిస్తూ ఉంటారు.ఈ ప్రక్రియను స్టార్ రేటింగ్ అంటారు.ఇలా స్టార్ రేటింగ్ ఇవ్వడం కోసం బొగ్గుగని పనితీరు,రక్షణ చర్యలు నిర్వహణ అక్కడ గల సౌకర్యాలు, పర్యావరణ హిత చర్యలు,కార్మిక సంక్షేమం వంటి 84 అంశాలను పరిగణనలోనికి తీసుకుని మార్కులను కేటాయించడం జరుగుతుంది.జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రమాణాలు నెలకొల్పి ఉన్న గనులలో పై 84 అంశాలను కేంద్ర బొగ్గు శాఖ నుండి వచ్చిన పరిశీలక బృందం వారు ప్రత్యక్షంగా పరిశీలించి మూల్యాంకనం జరుపుతారు. ప్రాథమిక మూల్యాం కనం తర్వాత వీటి నుండి అత్యుత్తమ గనులను ఎంపిక చేస్తారు.ఇలా ఎంపిక చేసిన వాటిలో ఇంకా అత్యుత్తమమైన వాటిని మరో కమిటీ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుంది. మొత్తం 100 మార్కుల్లో 91 కన్నా ఎక్కువ మార్కులు సాధించిన గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్ ఇస్తారు.ఈ విధంగా సింగరేణి సంస్థలో ఈసారి నాలుగు గనులు ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించడం అభినందనీయం.ఈ గనుల నిర్వహణ పర్యావరణ చర్యలు,సంక్షేమ కార్యక్రమాలు,ఉత్పత్తి సాంకేతికత వంటి అంశాలలో ఉత్తమ ప్రమాణాలు పాటిస్తున్నందు వల్లే ఈ అవార్డులు సాధించుకోవడం జరిగింది. దీనిపై ఛైర్మన్ ఎండీ ఎన్ బలరామ్ తనహర్షం ప్రకటిస్తూ గనుల యాజమాన్యాలకు కార్మికులకు తన అభినందనలు తెలియజేశారు.ఈ ఏడాది గతంలో ఎప్పుడూ లేని విధంగా నాలుగు గనులకు 5 స్టార్ రేటింగ్ లభించడంపై హర్షం వ్యక్తం చేశారు.ఇవే కాకుండా 14 గనులు 100 కు 80 నుండి 90 మార్కులు సాధించి 4 స్టార్ రేటింగు ను అందుకోవటం విశేషం.20 గనులకు 3 స్టార్ రేటింగ్ లభించడం విశేషం.గతంలో కొన్ని గనులకు 2 స్టార్ రేటింగ్లు కూడా లభించగా..ఈ సారి అన్ని గనులు కూడా తమ పనితీరును మెరుగుపరచుకుని 3 స్టార్ రేటింగ్ సాధించడం విశేషం.




# గణపయ్యా..వెళ్లి రావయ్యా

## గంగమ్మ చెంతకు విఘ్నేశ్వరుడు..
## శోభయాత్రలతో భక్తుల సందడి..
## రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ముగిసిన నవరాత్రులు..
## ఘనంగా వినాయక నిమజ్జనం..





తొమ్మిది రోజులు పూజలందుకున్న గణపయ్య గంగమ్మ ఒడికి చేరాడు.గురువారం శోభయాత్రల నడుమ,బ్యాండ్ భజంత్రుల మధ్య,డీజే పాటలతో నృత్యాలతో విఘ్నేశ్వరుడిని భక్తులు సాగనంపారు.రాజేంద్రనగర్ సర్కిల్ వ్యాప్తంగా వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.గత నెల ఆగస్టు 27న భక్తిశ్రద్ధలతో గణనాథులను ఏర్పాటు చేశారు.ఈ క్రమంలో కొన్నిచోట్ల మూడోరోజు,ఐదో రోజు నిమజ్జనం చేయగా,గురువారం పెద్దఎత్తున నగర శివారు




రాజేంద్రనగర్ సర్కిల్ వ్యాప్తంగా గణేష్ నిమజ్జన ఉత్సవాన్ని నిర్వహించారు.

**రాజేంద్రనగర్,సెప్టెంబర్04(సూర్యరేఖ)** తొమ్మిది రోజులు పూజలందుకున్న గణపయ్య గురువారం గంగమ్మ ఒడికి చేరాడు.శోభయాత్రల నడుమ డీజే పాటలతో,నృత్యాలతో విఘ్నేశ్వరుడిని భక్తులు సాగనంపారు.నగర శివారు రాజేంద్ర నగర్ సర్కిల్ వ్యాప్తంగా వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గత నెల ఆగస్టు 27న భక్తిశ్రద్ధలతో



గణనాథులను ఏర్పాటు చేశారు.ఈ క్రమంలో కొన్నిచోట్ల మూడోరోజు,ఐదో రోజు నిమజ్జనం చేయగా గురువారం పెద్దఎత్తున రాజేంద్రనగర్ సర్కిల్ వ్యాప్తంగా గణేష్ నిమజ్జన ఉత్సవాన్ని నిర్వహించారు.రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో తొమ్మిది రోజులు పూజలందుకున్న గణనాథులను స్థానిక పత్తికుంట,పల్లెచెరువు మీరాళంలలో నిమజ్జనం చేశారు.సర్కిల్ పరిధిలోని పురవీధుల్లో ప్రత్యేకంగా అలంకరించిన వాహనాలపై వినాయక విగ్రహాలను పెట్టిమహిళలు చిన్నారులు యువకులు,ఉత్సవ కమిటీ నిర్వాహకులు నృత్యాలు చేస్తూ ఆనందోత్సవాల నడుమ ఊరేగింపు నిర్వహించారు.పత్తి కుంటలో నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి

**వేలంలో భారీ ధరలు పలికిన లడ్డూలు..**
**పూజా కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు..**



రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో కొలువుదీరిన గణనాథులకు తొమ్మిది రోజులపాటు విశేష పూజలు చేసిన భక్తులు గురువారం పత్తి కుంట,పల్లె చెరువు, మీరాళం చెరువులలో నిమజ్జనం చేశారు.పత్తి కుంటలో జరుగుతున్న నిమజ్జనాన్ని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి,రాజేంద్రనగర్ డిసిపి చింతమనేని శ్రీనివాస్ పరిశీలించారు. రాజేంద్రనగర్,ఉప్పర్ పల్లి,మైలార్ దేవ్ పల్లి చౌరస్తాలలో నిమజ్జనానికి వెళుతున్న గణనాధులకు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు స్వాగతం పలికారు.తొమ్మిదో రోజు వివిధ గణనాథుల మండపాల వద్ద ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్,బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి,బిఆర్ఎస్ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి,లు ప్రత్యేక పూజలు చేశారు.

**వేలంలో భారీ ధరలు పలికిన లడ్డూలు..**

వినాయకుడి లడ్డూను వేలంపాడలో దక్కించుకునేందుకు భక్తులు పోటీపడ్డారు. గురువారం రాత్రి జరిగిన వేలం పాటలలో కాటేదాన్ బంగారు మైసమ్మ దేవాలయంలో ప్రతిష్టించిన గణపతి లడ్డును మూడోసారి సంకురి జయప్రకాష్ 2,25,000 లకు దక్కించుకున్నారు.శివరాంపల్లి హనుమాన్ దేవాలయంలో ప్రతిష్టించిన గణపతి లడ్డును మందాడి వెంకటరమణారెడ్డి,స్వప్న దంపతుల పుత్రుడు అభినందన్ రెడ్డి 1,10,000 లకు దక్కించుకున్నారు.

## ఉపాధ్యాయ దినోత్సవానికి ముఖ్యఅతిథిగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్,సెప్టెంబర్04(సూర్యరేఖ)**రాజేంద్రనగర్ మండలంలో నిర్వహించబోయే ఉపాధ్యాయ దినోత్సవానికి రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ హాజరుకానున్నట్లు మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ తెలిపారు.ఈ నెల 10న ఉపాధ్యాయ దినోత్సవంను పురస్కరించుకొని మండల పరిధిలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం ఉండనుందని వివరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొననున్నట్లు వివరించారు.అంతే కాకుండా ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొంటారన్నారు.

## హిందూ,ముస్లింల ఐక్యతకు ప్రతీక నవరాత్రి ఉత్సవాలు

**వినాయకమండలి ఆధ్వర్యంలో మహా అన్నదానం**



**మందమర్రి,సెప్టెంబర్4(సూర్యరేఖ)**భారతదేశ పండుగలు కేవలం ఆచారాలకు మాత్రమే పరిమితం కాకుండా,విభిన్న విశ్వాసాలు ఉన్నప్పటికీ హిందూ,ముస్లిం,క్రిస్టియన్ లు,కులమతాలకు అతీతంగా ఒకరి సంప్రదాయాలను ఒకరు గౌరవించుకుంటూ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తున్నారు.మందమర్రి పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర ఆలయ సమీపంలో గురువారం ఓం శ్రీ వరసిద్ధి వినాయక మండలి ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.భక్తులు,స్థానికులు భారీ సంఖ్యలో పాల్గొని భక్తి భావంతో ప్రసాదాన్ని స్వీకరించారు.గత 11 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను అన్ని మతాల ప్రజలు కలిసి జరుపుకోవడం విశేషం.మత భేదాలు పక్కన పెట్టి భక్తి,సౌభ్రాతృత్వంతో ఉత్సవాలను నిర్వహించుకోవడం సమాజంలో ఐక్యతను పెంపొందిస్తుందని స్థానికులు అభిప్రాయపడ్డారు.మండలి సభ్యులు,కాలనీవాసులు కలిసికట్టుగా ఆలయం అలంకరణ,పూజా కార్యక్రమాలు,అన్నదాన ఏర్పాట్లను సమర్ధవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండలి సభ్యుల సేవా కార్యక్రమాలను స్థానిక ప్రజలు అభినందించారు.ఈ అన్నదాన కార్యక్రమంలో వినాయక మండలి కమిటీ సభ్యులు జాడ క్రాంతి కుమార్,మహ్మద్ ఖాసీం,మేకల సాయికుమార్,రాం ఓవదేశ్,ఎండీ నజీమ్,కిందింటి కుమార్,మేకల అరుణ్,దేశమల్ల సిద్ధార్థ, భీమా గణేష్,జాడ కీర్తీ కుమార్,బబ్బెర విజయ్,నన్నపురాజు శ్యాంసుందర్,ఐలవేని ఈశ్వర్,కౌట్ల వెంకటేష్,రాజు శర్మ,శివ శర్మ,స్థానిక మహిళలు భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి హాజరైన మందమర్రి ప్రెస్ క్లబ్ సభ్యులు గణనాథుడిని దర్శించి ఆశీర్వాదాలు పొందారు.

## మాంటిస్సోరి పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




**మందమర్రి,సెప్టెంబర్4(సూర్యరేఖ)** ఉపాధ్యాయ వృత్తి నుంచి భారతదేశ ప్రథమ పౌరుడైన రాష్ట్రపతి పదవీ వరకు ఎదిగి,ఉపాధ్యాయుని కీర్తిని దిశదిశలా చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా మాంటిస్సోరి పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ వృత్తి గొప్పదనం గురించి,సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత విశేషాలను గురించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు పోలు సుజాతను పాఠశాల కరస్పాండెంట్ పోలు శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు ఎనర్జీ డ్రింక్ పంపిణీ చేసిన లైన్స్ క్లబ్

**రామాయంపేట,సెప్టెంబర్ 04(సూర్యరేఖ)** రామాయంపేట లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు విశేష సన్మానం లభించింది. గురువారం ఉదయం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులు,మున్సిపల్ సిబ్బందికి ఎనర్జీ డ్రింక్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.కమిషనర్ దేవేందర్ ముఖ్యఅతిథిగా హాజరై కార్మికులకు ఎనర్జీ డ్రింక్స్‌ను అందజేశారు.లైన్స్ క్లబ్ అధ్యక్షుడు దేమే యాదగిరి,జిల్లా అధ్యక్షుడు పోదేండ్ల లక్ష్మణ్ యాదవ్,సభ్యులు వంగరి కైలాస్,దోమకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ దేవేందర్ మాట్లాడుతూ పట్టణం శుభ్రంగా ఆరోగ్యంగా ఉండటానికి పారిశుధ్య కార్మికుల కృషి కీలకమన్నారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు వారికి ప్రోత్సాహం కలిగిస్తాయని తెలిపారు. కార్మికులు తమ భావాలను వ్యక్తం చేస్తూ,శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ... "మేము ప్రతిరోజూ ఉదయం నుంచి రాత్రి వరకు శ్రమిస్తాం..ఇలాంటి గుర్తింపు మా కష్టానికి నిజమైన




గౌరవం"అన్నారు.పోచమ్మ శంకర్ మాట్లాడుతూ... "ఇంతవరకు ఎవరు మాపై ఇంత శ్రద్ధ చూపలేదు. లైన్స్ క్లబ్ చేసిన సత్కారం మాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చింది".లైన్స్ క్లబ్ అధ్యక్షుడు దేమే యాదగిరి మాట్లాడుతూ... "సమాజానికి మూలస్తంభాలుగా నిలుస్తున్న పారిశుధ్య కార్మికులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని తెలిపారు.జిల్లా అధ్యక్షుడు పోదేండ్ల లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ "ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తాం" అని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షుడు దేమే యాదగిరి, లక్ష్మణ్ యాదవ్. వంగరి కైలాస్,దోమకొండ శ్రీనివాస్, శ్రీధర్ రెడ్డి,చల్ మెడ ప్రసాద్, పోచమ్మ శంకర్,సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో పంచాయతీ ఎన్నికల సందడి







**ఎన్నికలకు ఎదురు చూపులు..ఎన్నికల వరుసలు వరుసలు పెట్టి పలకరిస్తున్న వివిధ పార్టీల నాయకులు.. ఆశ్చర్యపోతున్న ఓటర్లు..**

**కొల్చారం,సెప్టెంబర్04(సూర్యరేఖ)** పల్లెల్లో స్థానిక సంస్థల ఎన్నికల సందడి కనిపిస్తోంది. కాక బాగున్నారా..మావ ఎక్కడ పోతున్నవు,ఓ అక్క ని బిడ్డ మంచిగా ఉన్నాదా..మంచిగా చదువుతుందా..బాపు యూరియ దొరికిందా చల్లినవా పొలంలో..తాత పాణం బాగుందా.. ఇలా రక రకాల పలకరింపులుతో పల్లెల్లో పులకరిస్తున్నాయి.ఈ యెడు అంత మాట్లాడని వారు,వరుసలు కలుపుతూ పలకరిస్తుండడంతో ప్రజలు ఉబ్బి తబ్బి పోతున్నారు.కొందరు ఇదేంరా బాబు ఎన్నడూ లేని వీడు వరుసలు కలవుతున్నాడని లోలోపల గోనుగుతున్నారు. ఓటర్లకు దగ్గర అయ్యేందుకు వివిధ పార్టీల నాయకులు వరుసలు కలుపుకొని జనాలను మచ్చిక చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు.కాగా కొందరు మీరు జిమ్ముక్కులు మాకు తెలుసులే అని అంటున్నారు. కొందరు పార్టీతో పనిలేకుండా ఓటర్లను వలకరిస్తూ.. తాను వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ప్రకటిస్తున్నారు.

**-కూడగట్టుకుంటున్న మద్దతు..**

సర్పంచు, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలపై కన్నేసిన ఆశావహులు ఇప్పటి నుంచే గ్రామాల్లో కలియది రుగుతున్నారు.ఆర్థికంగా బలంగా ఉన్న వారంతా యువత,ఆయా కుల సంఘాల పెద్దలను మచ్చిక చేసుకుంటున్నారు.మరి కొంత మంది విందులు ఏర్పాటు చేస్తూ పలుకుబడి ఉన్న వ్యక్తులను తమవైపు తిప్పుకుంటున్నారు. కులాల వారీగా సమీకరణాలను అంచనా వేసుకుంటున్నారు

**-నేతల చుట్టూ చెక్కర్లు..**

సర్పంచ్ బరిలో నిలిచేవారి పేర్లు ప్రచారంలోకి వస్తుండడంతో గ్రామాల్లో రోజుకొకరు పోటీ పడుతున్నట్లుగా చెప్పుకుంటున్నారు.తద్వారా ఒకరిని చూసి మరొకరు తయారవుతున్నారు. ఎంపీటీసీ,జడ్పీటీసీ స్థానాలకు పార్టీల వారీగా టికెట్ల కేటాయింపు ఉండడంతో నేతల చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. ఎమ్మెల్యేలు,మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్చార్జి,పార్టీ అధ్యక్షులతో నిరంతరం టచ్లో ఉంటూ వారి ఆశీస్సులు పొందడానికి పాకులాడుతున్నారు.

**-ఓటరు జాబితా ప్రచురణ..**

ఆగస్టు 28వ తేదీలోపు గ్రామ పంచాయతీల ముసాయిదా ఓటర్ల జాబితా తయారీచేసి గ్రామ పంచాయతీ,మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను ప్రదర్శించారు. ఇక ఆ మరునాడే.. అంటే ఆగస్టు 29వ తేదీన ఎంపీడీవోల ద్వారా మండల స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎంపీడీవోల ద్వారా మండల స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు ఏర్పటు చేశారు.ఆగస్టు 30వ తేదీన ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరించి ఆగస్టు 31వ తేదీన జిల్లా పంచాయతీ అధికారి గ్రామ పంచాయతీల వార్డుల వారీగా ఫోటో ఓటర్ల తుది జాబితాలను ప్రచురణ చేశారు.దీనికి తోడు సెప్టెంబర్ 30వ తేదీ లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని తెలంగాణ హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో పల్లెలో పంచాయతీ సందడి కనిపిస్తుంది.

# మంత్రముగ్ధులను చేసిన చిన్నారుల నాట్య ప్రదర్శన

**అభినందించిన బాలాజీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్..**

**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్04(సూర్యరేఖ)** గుడిమల్కాపూర్ డివిజన్ యందలి బాలాజీనగర్ కాలనిలో బాలాజీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద గణనాధుని ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. తదనంతరం స్థానిక మాస్టర్ కిడ్స్ అకాడమీ సౌజన్యంతో నిర్వహించిన చిన్నారుల నృత్య ప్రదర్శనలు,కాలనీ వాసులను,పరిసర ప్రాంతాలనుడి విచ్చేసిన భక్తులకు మంత్రముగ్ధులను చేసి కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.చిన్నారుల ప్రతిభ పాటవాలకు సంపూర్ణమైన నాట్య నైపుణ్యంతోలయ తాళం అభిన యాలతో మండప ప్రాంతం కళా క్షేత్రంగా మారింది. చిన్నారుల నృత్యం చుసిన ప్రేక్షకుల హర్షధ్వా నాలతో ప్రాంతం దద్దరిల్లిపో యింది.ఈ సందర్భంగా బాలాజీ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, శ్రీశ్రీ నల్లపోచ మ్మ ఆలయ చైర్మన్ వై.అనిల్ కుమార్ చారి కాలనీ సభ్యులు గున్నాల రంగారెడ్డి,ఈ,నరసింహ రెడ్డి,పి.రాజ్ కుమార్,శ్రీకాంత్,మనోహర్ ముదిరాజ్, శ్రీనివా



సచారి,దివాకర్,తదితరులు చిన్నారులను శాలువాలతో సన్మానించి అభినందించారు.

## కేంద్ర ప్రభుత్వం జీఎస్టీపై తీసుకున్న నిర్ణయం అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుంది ..

**ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మార్నేని ఫణిందర్**




**ఉప్పల్,సెప్టెంబర్ 04(సూర్యరేఖ)** కేంద్ర ప్రభుత్వం జి.ఎస్.టిపై తీసుకున్న నిర్ణయం పట్ల ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మార్నేని ఫణిందర్ హర్షం వ్యక్తం చేశారు.గురువారం బిజెపి కార్యాలయంలో విలేకరులు సమావేశం ఏర్పాటు చేశారు.బిజెపి సీనియర్ నాయకులు ధర్మారెడ్డి మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం జి.ఎస్.టి. విషయంలోపై తీసుకున్న నిర్ణయం చాల మంచిదని, ఇంకా సామాన్య ప్రజలకు మేలు చేసే ఎన్నో నిర్ణయాలు భవిష్యత్తులో తీసుకుంటారని ధీమా వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అధ్యక్షులు ఫనీంద్ర మాట్లాడుతూ..అవినీతి లేని పాలన,దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడమే కాకుండా మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి వారికి నిత్యావసరాల వస్తువులపై భారం తగ్గిస్తూ నిర్ణయం తీసుకోవడం పట్ల ఊరట లభించిందన్నారు.ఉప్పల్ పట్టణ ప్రజల తరుపున ప్రధాన మంత్రి నరేంద్రమోడీ,కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్,లకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సమావేశంలో సీనియర్ నాయకులు ధర్మారెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విట్టల్ రావు ముదిరాజ్,కోశాధికారి దువ్వాల రమేష్,యువ మోర్చా నాయకులు ఆడెపు రమేశ్,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ పర్మిషన్ లేకుండానే నిర్మాణ పనులు..



**నిజాంపేట,సెప్టెంబర్04(సూర్యరేఖ)**మండల వ్యాప్తంగా ఆయా గ్రామాలలో ఇంటి నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి.పర్మిషన్ లేకుండానే ఇండ్లను నిర్మించడంతో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుకుతున్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు.నందిగామలో పర్మిషన్ లేకుండా నాలుగు అంతస్తుల చర్చి నిర్మించుకోవడం జరుగుతున్న అధికారులు మాత్రం పట్టించకపోవడం శోచనీయం.అలాగే గతంలో రెండుసార్లు ప్రమాదం జరిగిన అధికారులు మాత్రం పట్టి పట్టినట్లుగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి పర్మిషన్ లేని ఇండ్లపై కొరడా జులిపించాలని పలువురు కోరుచున్నారు.

## మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తంరావుకు ఘన సన్మానం..

**కడుదుల సోమయ్య పటేల్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం..**





**హైదరాబాద్,సెప్టెంబర్ 04 (సూర్యరేఖ)** నగరంలోని విద్యానగర్ కమ్యూ నిటీహాల్ లో మున్నూరుకాపు సంఘం ప్రతినిధి కడుదుల సోమయ్య పటేల్ ఆధ్వర్యంలో మున్నూరుకాపు కుల సంఘం రాష్ట్రఅధ్యక్షులు సర్దార్ కుటుంబం పురుషోత్తంరావు పటేల్ సన్మాన సభ జరిగింది. మకుటంలేని మహారాజు నిరంతర శ్రామికుడు, అజాతశత్రువు, మున్నూరుకాపు కులాభివృద్ధి కొరకు తన కుటుంబాన్ని కూడా భాగస్వాములను చేసిన నిస్వార్ధ సేవకుడు గొప్పరాజకీయవేత్త సామజికపరమైన నాయకుడు అన్నితీర్ల అనుభవం గల సర్దార్ పుటం పుర్షోత్తంను కుల సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు.అనంతరం సన్మానసభలో కడుదుల సోమయ్య పటేల్ సమక్షంలో ఎంకెఎస్ టి.సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ సమావేశంలో మున్నూరు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఇందూరు తిరుపతి,సీనియర్ నాయకులు మరిశెట్టి నర్సింగరావ్ పటేల్ మహిళా విభాగం ఉపాధ్యాక్షులు ఇందూరి లత పటేల్, కోటేశ్వరరావు పటేల్ డి,భానుచందర్ పటేల్ (అడ్వాన్స్)అరుణ్ పటేల్,సత్యనారాయణ పటేల్, లతోపాటు డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి





ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్,సెప్టెంబర్ 04(సూర్యరేఖ)** ప్రజల మద్దతుతో నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.మీర్ పేట్ హెచ్ బికాలనీ డివిజన్ లోని ఇంద్రనగర్ ఫేజ్-2,మంగాపురం కాలనీలలో రూ.24 లక్షలతో నిర్మించే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్,తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...అభివృద్ధి విషయంలో అవసరమైన సహకారం అందిస్తూ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని,ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ...డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తామని,అలాగే డివిజన్ అభివృద్ధి విషయంలో సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే, డివిజన్ నాయకులకు కార్పొరేటర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ ప్రెసిడెంట్ వంజరి ప్రవీణ్ కరిపే,వాటర్ వర్క్స్ ఏఈ వేణుగోపాల్,కాలనీ ప్రెసిడెంట్ అశోక్ రెడ్డి, సతీష్ రెడ్డి,మల్లేష్ గౌడ్,రవీందర్ రెడ్డి,కృష్ణమూర్తి, కనకయ్య అలీముద్దీన్ సలీముద్దిన్ ఉల్లెం బాలరాజు, సాయి కుమార్ బాలయ్యగౌడ్ చారి రామకృష్ణ, హరినాథ్ రెడ్డి భూపాల్ గౌడ్,శేఖర్ గౌడ్,శివ,దండెం నరేందర్,నిసార్ అహ్మద్ గోరి కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సిందూర్ మండపంలో గణేశునికి పూజలు చేసిన ఎంపీ అరవింద్ ధర్మపురి






**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్04(సూర్యరేఖ)** గుడిమల్కాపూర్ శివబాగ్ ప్రాంతంలోని గాయత్రీ నగర్‌లో వినాయక నవరాత్రుల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఆపరేషన్ సిందూర్ విజయాన్ని గుర్తు చేస్తూ ఏర్పాటు చేసిన ఆపరేషన్ సిందూర్ గణేష్ మండపాని నిజాంబాద్ ఎంపీ అరవింద్ ధర్మపురి గణేష్ సందర్శించి పూజలు నిర్వహించి వినాయకుని ఆశీస్సులు తీసుకున్నారు. భారతీయ జనతా పార్టీ సెంట్రల్ జోన్ నాంపల్లి నియోజక వర్గం గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీ మర్యాదపూర్వకంగా ఎంపీ అరవింద్ ధర్మపురిని ఆహ్వానించి శాలువాతో సత్కరించి,తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీ అరవింద్ ధర్మపురి మాట్లాడుతూ...గత రెండు దశాబ్దాల క్రితమే దేశభక్తి,ఆధ్యాత్మిక చింతనతో కూడిన వినాయక మండపాలను గుడిమల్కాపూర్ డివిజన్ కార్పొరేటర్ దివంగత దేవరకరుణాకర్ ఏర్పాటు చేయడం ప్రారంభించారని కొనియాడారు.ఆ పరంపరను అయన తనయుడు దేవర వంశీ కొనసాగిస్తున్నారని,దేశంపై గల అభిమానంతో ఆపరేషన్ సిందూర్ విజయాన్ని గుర్తు చేస్తూ ఏర్పాటు చేసిన ఆపరేషన్ సిందూర్ గణేష్ మండపం కలకాలం గుర్తుంటుందని అన్నారు. ఆపరేషన్ సిందూర్ గణేష్ మండపం దేశభక్తిని చాటిచెబుతోందన్నారు. మండపం లోపల అస్త్ర శస్త్రాలతో ఇరువైపులా యుద్ధట్యాంకుల మధ్య వినాయకుడు దర్శనమిస్తున్నాడని మండపం బయట గగనతలంలోయుద్ధ విమానాలు, ఆకాష్ క్షిపణులు,ఎస్-400 రక్షణ శ్రేణి కవచం చూపరులను ఆకట్టుకుంటున్నాయన్నారు.

# పార్కుల అభివృద్ధికి అన్ని చర్యలు చేపడతాం





బాలాజీ ఎంక్లేవ్ పార్కు అభివృద్ధి పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల గీతప్రవీణ్


**ఉప్పల్,సెప్టెంబర్ 04 (సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ లోని బాలాజీ ఎంక్లేవ్ కాలనీలో జిహెచ్ఎంసి హార్టికల్చర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో చేపట్టిన పార్కు అభివృద్ధి,సుందరీకరణ పనులను చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్,కాలనీ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి,కాలనీ సభ్యులతో కలిసి పర్యవేక్షించారు. డివిజన్లోని అన్ని పార్కులలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి పార్కులకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తూ అభివృద్ధికి దోహదపడుతున్న కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్,ను డివిజన్లోని సీనియర్ సిటిజన్,లు ప్రశంసిస్తూ మునుపెన్నడూ ఇంత పెద్ద ఎత్తున పార్కులను అభివృద్ధి ఎవరు చేయలేదని పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని పార్కులలో ఆహ్లాదకర వాతావరణాన్ని ఏర్పాటు చేయాలన్న కార్పొరేటర్ గీతా ప్రవీణ్ సంకల్పం గొప్పదని కొనియాడారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ... అభివృద్ధిలో భాగంగా పార్కులో నూతన గజబోని,బెంచీలని,గార్డెన్ గ్రాస్ ని,కాంపౌండ్ వాల్ పెయింటింగ్ ని పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.అసోసియేషన్ సభ్యుల అభ్యర్థన పార్కులో మరికొన్ని బెంచీలను ఏర్పాటు చేయాలని,గజబు చుట్టూ ఫ్లోరింగ్ ఏర్పాటు చేయాలని,కాంపౌండ్ వాల్ కి వాల్ పెయింటింగ్ చేయాల్సిందిగా హార్టికల్చర్ అధికారులను ఆదేశించడం జరిగింది. కార్యక్రమంలో బాలాజీ ఎంక్లేవ్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి,మాజీ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి,ఓంకార్ సింగ్,కమిటీ సభ్యులు రమణ,కెనడి,షేక్ మస్తాన్ వలి,సిద్దేశ్వర్,శ్రీనివాస్ చారి,శశికుమార్,భరత్ రెడ్డి,సత్యనారాయణరెడ్డి, కేశవరెడ్డి,ప్రదీప్ ప్రవీణ్,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎదుల్ల కొండల్ రెడ్డి,కొక్కొండ జగన్,బింగి శ్రీనివాస్,మహమూద్,తదితరులు పాల్గొన్నారు.

## నందిగామలో తాత్కాలిక రోడ్డు పనులు షురూ..




**నిజాంపేట,సెప్టెంబర్04(సూర్యరేఖ)** మండలం నందిగామ గ్రామ శివారులో గల బ్రిడ్జి కుంగిపోవడంతో ప్రత్యామ్నాయంగా ఆర్అండ్ బి అధికారులు తాత్కాలిక రోడ్డు పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా రోడ్డు కాంట్రాక్టర్ రాంబాబు మాట్లాడుతూ...భారీ వర్షాలకు బ్రిడ్జి పూర్తిగా దెబ్బతినడంతో రామాయంపేట సిద్దిపేటకు రాకపోకలు నిలిచిపోయాయని వారం రోజులలో రోడ్డు పనులను పునరుద్ధరించేందుకు పైపులు తీసుకొచ్చామని త్వరలో పైపులు వేసి తాత్కాలిక రోడ్డును ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.రోడ్డు మరమ్మత్తుల విషయంలో ప్రజల సహకరించాలని కోరారు.

## నిమజ్జనానికి తరలిన గణనాథుడు..




**నిజాంపేట,సెప్టెంబర్04(సూర్యరేఖ)**మండల కేంద్రంలో బీరప్ప ఫ్రెండ్స్యూత్ ఏడవ వార్షికోత్సవంలో భాగంగా ఆవిగ్నేశ్వరునికి ప్రతిరోజు ధూప దీప నైవేద్యాలను సమర్పించి గురువారం సాంప్రదాయ పద్ధతులలో డోలు చప్పులు నృత్యాల మధ్య నిమజ్జన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...వినాయక నవరాత్రులు పూజలు అందుకొని తొమ్మిది రోజుల్లో భాగంగా వినాయకుడిని స్థానిక మల్కా చెరువులో నిమజ్జనానికి తరలించామన్నారు.ఆ స్వామి వారి కృప గ్రామస్తులపై ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో బీరప్ప ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు ఎం. పోచయ్య,ఉపాధ్యక్షులు మహేష్,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విఎస్ టి కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్



**ఉప్పల్,సెప్టెంబర్ 04(సూర్యరేఖ)** నాచారం డివిజన్ లోని విఎస్ టి కాలనీలో డ్రైనేజీ సమస్యలపై కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ అధికారులతో కలిసి గురువారం పర్యటించారు.ఈ సందర్భంగా స్థానిక కాలనీవాసులు డ్రైనేజీలలోని మట్టి తీయడం లేదని కార్పొరేటర్ కు ఫిర్యాదు చేశారు.అలాగే రేణుక ఎల్లమ్మ గుడి ముందు వీధి, పక్క వీధిలలో తొందరగా డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభించాలని కోరడం జరిగింది. డ్రైనేజీల పనులు త్వరలోనే ప్రారంభిస్తామని,సిమెంటు రోడ్లు కూడా ఇదివరకే మంజూరైనవి తిరిగి కొత్త బడ్జెట్ వేయడం జరిగిందని తొందర్లోనే రోడ్లు కూడా వేయిస్తామని కార్పొరేటర్ కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సిరాజుద్దీన్, సివరేజ్ సూపర్వైజర్ రాకేష్,కాలనీవాసులు జాన్ వెస్లీ,సుగుణాకర్ రావు,వాసు, రోహిత్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై కాంగ్రెస్ నాయకుడు బండి లక్ష్మణ్ వినతి వెంటనే ఎమ్మెల్యే స్పందన..



**బెల్లంపల్లి,సెప్టెంబర్04(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలో రహదారులు కాలువలు, డ్రైనేజీలు అధ్వాన్నంగా ఉండటం కలుషిత నీరు, వైరల్ ఫీవర్ కేసులు పెరుగుతున్న అంశాలపై కాంగ్రెస్ నాయకుడు బండి లక్ష్మణ్ వినతి పత్రం సమర్పించారు.విద్యార్థులకు ఒక రూపాయి భోజనం, ఉచిత బస్ పాస్‌లు ఇవ్వాలని ఇందిరమ్మ ఇండ్లపై స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ వినతిపై ఎమ్మెల్యే వెంటనే స్పందించి,జిహెచ్ఎంసి అధికారులతో మాట్లాడి ప్రతి ఇంటికి వైద్య పరీక్షలు చేయాలని,కలుషిత నీటిని ఫిల్టర్ చేసి రిటర్న్ వాటర్ రూపంలో అందించాలని ఆదేశించారు. ప్రజల ఆరోగ్యానికి,పట్టణ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.


# నిజాంపేటలో వినాయక నిమజ్జనం ఏర్పాట్లు





**నిజాంపేట,సెప్టెంబర్04(సూర్యరేఖ)** మండల కేంద్రంలో వినాయక నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని ఎస్ఐ రాజేష్ అన్నారు. గ్రామంలోని స్థానిక మల్కాచెరువు పరిశీలించి నిమజ్జనం జరిగే ప్రదేశాలలో జెసిబి ద్వారా పొదలను తొలగించమన్నారు. ఈ సందర్భంగా ఆయన గత వారం రోజుల కురిసిన భారీ వర్షాలకు చెరువులో నిండుకుండలా ఉండడంతో ముందస్తు చర్యలు చేపట్టామన్నారు. నిమజ్జన సమయంలో వినాయక మండపాల నిర్వహకులు జాగ్రత్తలను పాటించాలని, చిన్నపిల్లలను చెరువుల వద్దకు తీసుకు వెళ్ళొద్దన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నర్సింలు,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్,హబ్సిగూడ,రామంతాపూర్ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,సెప్టెంబర్ 04(సూర్యరేఖ)** గణేష్ నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన గణనాధులను ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...విఘ్నాలను తొలగించే ఆ విఘ్నేశ్వరుడీ ఆశీస్సులతో ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలు మరియు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వారు కోరుకున్నట్లు తెలపడం జరిగింది. రామాంతపూర్ మెయిన్ రోడ్డు డి.మార్ట్ వద్ద లక్ష్మి గణపతి ఫ్రెండ్స్ అసోసియేషన్,రామంతాపూర్ కార్పొరేటర్ శ్రీవాణి వెంకట్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపం టీవీ.కాలనీ వెల్ఫర్ అసోసియేషన్ రామంతాపూర్ వినాయక యూత్ అసోసియేషన్ గోకులేనగర్, హబ్సిగూడ డివిజన్ లో ఏర్పాటు చేసిన మండపాని సందర్శించి ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి రజిత పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వినాయక మండప సభ్యులు పాల్గొన్నారు.

# ఉప్పల్ డివిజన్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,సెప్టెంబర్ 04(సూర్యరేఖ)** గణేష్ నవరాత్రుల సందర్భంగా ఉప్పల్ డివిజన్లో ఏర్పాటు చేసినా గణనాధులను ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...విఘ్నాలను తొలగించే ఆవిగ్నేశ్వరుడీ ఆశీస్సులతో ఉప్పల్ నియోజకవర్గం ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలు మరియు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వారు కోరుకున్నట్లు తెలపడం జరిగింది. ఉప్పల్ డివిజన్ లో శేషసాయినగర్ వెల్ఫేర్ అసోసియేషన్,సెవెన్ హిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్,న్యూభారత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఇందిరానగర్ గాంధీనగర్,ఓల్డ్ భరత్ నగర్,మహంకాళి రాజు ఆధ్వర్యంలో,ఉప్పల్ మహంకాళి యూత్ అసోసియేషన్ మహంకాళి వంశీ,ఉదయ్ ఆధ్వర్యంలో,యూత్ కాంగ్రెస్ నాయకులు చిన్న సూర్యనగర్ కాలనీ,బీరపగడ్డ సంతోష్ ఆధ్వర్యంలో శివాజీయూత్ అసోసియేషన్ ఓల్డ్ బారత్ నగర్ ఆధ్వర్యంలో,ఏర్పాటు చేసిన మండపాని సందర్శించి ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వినాయక మండప సభ్యులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుడి అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్



**ఉప్పల్,సెప్టెంబర్ 04(సూర్యరేఖ)**గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రామంతపూర్ ఇంద్రానగర్ లో టీంవిఘ్నరాజ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు,ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ... విఘ్నాలను తొలగించే ఆవిఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ఉప్పల్ నియోజకవర్గం ప్రజలందరూ ఆయుఆరోగ్యాలు మరియు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పలుగుల అంజయ్య పటేల్,తమ్మలిరవి శైలేందర్ దర్శనల సుధాకర్, మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,సంకూరి కుమారస్వామి, కల్మకల లింగం,దయాకర్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి,పడిగం నగేష్ రమేష్ నారాయణదాసు సురేష్ మురళి, మహిళా నాయకురాలు అంబటి భాగ్యలక్ష్మి,తాళ్ల మంగగౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జనానికి వెళ్లే రోడ్డులో విద్యుత్ తీగలను తొలగించాలి:

మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్



**ఉప్పల్,సెప్టెంబర్ 04(సూర్యరేఖ)** మల్లాపూర్ డివిజన్ లోని గణేష్ నిమర్జనలకు వెళ్లే రోడ్డు క్రాసింగ్ గా ఉన్న విద్యుత్ తీగలను తొలగించాలని మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్ విద్యుత్ శాఖ అధికారులను కోరారు. వెంటనే స్పందించిన విద్యుత్ శాఖ డీఈ. సుబ్బారావు,ఏ.డిఈ దశరద్ నాయక్,ఏఈ నాగరాజు కాంట్రాక్టర్ హరికంత్ రెడ్డి,లు కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించి విద్యుత్ తీగలను తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డివి సుబ్బారావు మాట్లాడుతూ...వినాయక నిమజ్జనానికి విద్యుత్ తీగల వల్ల ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ వర్కింగ్ ప్రాసిడెంట్ కోయగూర బాలరాజ్,మెరుపుల బాలరాజ్,ఎస్ సి. సెల్ అధ్యక్షులు మనోహర్ యాత్ కాంగ్రెస్ అధ్యక్షులు జయంత్,వినేష్ యాదవ్,తోపు సాయి,పురుషోత్తం,తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ అభాశర్మకు సార్క్ ఇంటర్నేషనల్ ప్రైడ్ అవార్డుతో పాటు విద్యావికాస్ ప్రతి పురస్కార్..






**రాజేంద్రనగర్,సెప్టెంబర్04 (సూర్యరేఖ)** అత్తాపూర్ నందనవనం అపార్ట్మెంట్ నివాసి,ట్రైమ్ స్కూల్లో హింధీ పండిత్ గా పనిచేస్తున్న డాక్టర్ అభాశర్మ సార్క్ ఇంటర్నేషనల్ ప్రైడ్ అవార్డు-2025 తో పాటు విధ్యావికాస్ ప్రతి పురస్కార్ అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఆగస్టు24న నేపాల్ రాష్ట్రం ఖాట్మాండులో ధారద్దామ్ ఇంటర్నేషనల్, దేవనగరి ఉథ్థాన్ ఫౌండేషన్ బుద్దిస్ట్ వరల్డ్ ఫౌండేషన్ ఏసియా బుక్సఅఫ్ వరల్డ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో నేపాల్ మాజీ ఉపరాష్ట్రపతి డాక్టర్ పరమానద్ ఝూ చేతుల మీదుగా అవార్డులు అందుకున్నానన్నారు. అదే రోజు బనారస్లో గల కాశీవిద్యాపీఠ్ ఆమెకు విద్యావికాస్ ప్రతి పురస్కార్ ను అందజేశారు. విధ్యావ్యాప్తికి తాను చేస్తున్న కృషికి గాను ఈ అవార్డులు వచ్చాయని డాక్టర్ అభాశర్మ తెలిపారు.

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,సతీమణి కావ్యారెడ్డి ఆపరేషన్ సిందూర్ మండపం వినాయకుని పూజలు.






**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్04 (సూర్యరేఖ)** గుడిమల్కాపూర్ శివబాగ్ ప్రాంతంలోని గాయత్రీనగర్ కాలనీలో వినాయక నవరాత్రుల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఆపరేషన్ సిందూర్ వినాయక మండపాన్ని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సతీమణి కావ్యారెడ్డి సందర్శించి వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా దివంగత దేవర కరుణాకర్ సతీమణి దేవర దీప,కొడుకు దేవర వంశీ కోడలు దేవర అనూష వారి కుటుంభం సభ్యులు మర్యాదపూర్వకంగా కావ్యారెడ్డిని ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# లాభాల ప్రకటన,మారుపేర్ల సవరణకై 15 తారీఖున జిఎం కార్యాలయాల ఎదుట ధర్నా






**సొంతింటి కలకై సీఐటీయూ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమం.. సిఐటియు డిప్యూటీ జనరల్ సెక్రెటరీ నాగరాజు గోపాల్,బ్రాంచ్ సెక్రటరీ అల్లి రాజేందర్**

**మందమర్రి,సెప్టెంబర్ 04(సూర్యరేఖ)** సింగరేణి సంస్థలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు సొంతింటి కలను సాకారం చేసేందుకు సీఐటీయూ ఆధ్వర్యంలో చేపడుతున్న వినూత్న కార్యక్రమంలో బాగంగా ఈ నెల 15వ తారీఖున జిఎం కార్యాలయాల ఎదుట చేపట్టిన ధర్నా కార్యక్రమంలో కార్మికులు భాగస్వామ్యులవ్వాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు డిప్యూటీ జనరల్ సెక్రెటరీ నాగరాజు గోపాల్,బ్రాంచ్ సెక్రటరీ అల్లి రాజేందర్,లు కోరారు. గురువారం కాసిపేట 2 గనిపై సొంత ఇంటి కలపై కార్మికుల అభిప్రాయాన్ని తెలుసుకోవడానికి ఈ నెల 11,12వ తారికుల్లో చేయనున్న ఓటింగ్,లాభాల ప్రకటన,వాటా చెల్లింపు మారుపేర్లు సవరణ వంటి దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్ను విడుదల చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ...సింగరేణి కార్మికులకు సొంత ఇంటి కల నెరవేరుస్తామని, సింగరేణి ఎన్నికల్లో అన్ని యూనియన్లు,రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం హామీలు ఇవ్వడం జరిగిందని గెలిచిన తర్వాత అసెంబ్లీ లో మాట్లాడకుండా దాటవేస్తున్న కోల్ బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేల తీరు సరికాదన్నారు.గెలిచిన సంఘం కమిటీ వేసిందని చెబుతూనే ప్రభుత్వం చేతిలో ఉందని అంటున్నారని,అసలు ఆ కమిటీ నివేదిక ఎప్పటిలోగా ఇస్తుందో,యాజమాన్యం యాజమాన్యంచే లాభాల ప్రకటన ఎప్పటిలోగా చేప్పిస్తారో మాత్రం చెప్పడం లేదన్నారు.సింగరేణి కార్మికులకు యాజమాన్యం సొంతింటి కల నెరవేర్చడం వలన క్వార్టర్లపై ఎలాంటి ఖర్చు చేయాల్సిన అవసరం ఉండదన, ప్రభుత్వానికి టాక్స్ లు కట్టడం తప్పుతుందని,2011లో అగ్రిమెంట్ చేసుకుని,అధికారులకు అమలు చేస్తున్న అలవెన్స్ లపై ఐటి మాఫీ ఒప్పందాన్ని అమలు చేయాల్సిన అవసరం ఉండదని వీటివలన యాజమాన్యానికి ఆర్థికంగా లబ్ధి జరుగుతుందన్నారు.సొంతింటి కలపై అవగాహన కల్పిస్తూ పోరాటం చేస్తున్న తీరును జీర్ణించుకోలేని రియాజ్ అహ్మద్ లాంటి నాయకులు ఉన్న కాడి నుండి కదలకుండా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడమే తప్ప ఎలాంటి పోరాటం చేయకుండా మీకు యాజమాన్యం చెవిలో చెప్పిందా అని అడగడం చూస్తుంటే యాజమాన్యాలు చెవిలో చెప్తేనే కార్మిక సంఘాలు అడుగుతాయా అనేది తెలుసుకోవాలన్నారు. స్వంతింటి కలకై చేస్తున్న పోరాటంలో గని సీనియర్ కార్మికుడు డి.గోపాలకృష్ణ యూనియన్ లో చేరగా ఆయనను కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీ బుద్ధ సురేష్ అసిస్టెంట్ పిట్ సెక్రటరీ ధనిశెట్టి సురేష్,షిఫ్ట్ ఇంచార్జ్ నామాని సురేష్,ఆర్గనైజర్ విద్యాసాగర్ టెక్నికల్ ఇన్చార్జి నవీన్,రాజ్ కుమార్, ప్రశాంత్ మనోజ్ జాకీర్ సాయికుమార్ రమేష్, నవీన్ సూరజ్ శ్రీశైలం రాజేష్ హరీష్ సంపత్,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# రామాయంపేటలో వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అన్న సమర్పణ కార్యక్రమం







**రామాయంపేట,సెప్టెంబర్ 04 (సూర్యరేఖ)** వినాయక చవితి ఉత్సవాలు,నవరాత్రి వేడుకల సందర్భంగా రామాయంపేట పట్టణంలో గణనాథుల ప్రతిష్టలు వైభవంగా కొనసాగుతున్నాయి.నిమజ్జన కార్యక్రమాలు రెండు రోజుల్లో జరగనున్నవేళ, గురువారం పట్టణంలో అన్నదాన, కుంకుమార్చన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ క్రమంలో రామాయంపేట వైశ్య భవనంలో వైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్న సమర్పణ కార్యక్రమం జరిగింది.ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి,అన్న సమర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం పట్టణంలోని వెంకటేశ్వర ఆలయం సమీపంలోని ఐదు గణపతి మండపాలకు వెళ్లి పూజలు చేశారు.ప్రజలు పెద్ద ఎత్తున హాజరై అన్న సమర్పణలో భాగస్వాములయ్యారు.ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంత రావు మాట్లాడుతూ... “సమాజంలో ఐక్యత పంచుకోవడం అన్నదానంతో వ్యక్తమవుతుంది. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల యాదగిరి,మాజీ ఎంపీటీసీ నాగులు. విప్లవ్.కుమార్ సాగర్,గుడాల లింగం.చింతల స్వామి,తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాతరావు,మాజీ ఎంపీపీ రమేష్ రెడ్డి,సీనియర్ నాయకుడు సరాపు యాదగిరి, మాజీ కౌన్సిలర్లు గజవాడ నాగరాజు సుందర్ సింగ్, దేమే యాదగిరి చిలుక గంగాధర్ అల్లాడి వెంకటేష్, వైశ్య సంఘం నాయకులు కాముని శంకరయ్య తోట కిరణ్,ఇన్నెట్టి అశోక్, సంతోష్,కొత్త శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జన ర్యాలీలలో ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి..



**గోపిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి**

**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్ 04(సూర్యరేఖ)** గోల్కొండ డివిజన్ పరిధిలో నెలకొల్పిన వినాయకుల విగ్రహాలను నిర్వాహకులు అంతా కూడా వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని గణేష్ శోభాయాత్ర,నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చూసుకోవాలని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి గోల్కొండ డివిజన్ కన్వీనర్ గోపిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా గోపిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ...నిమజ్జన ర్యాలీలలో ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.వినాయక నిమర్జన ఊరేగింపు వాహనాలను తొందరపాటుతో కాకుండా ఇతరులకు ఇబంది కలగకుండా క్రమ పద్ధతితో తీసుకువెళ్లాలని కోరారు.ఊరేగింపులో అశ్లీల నృత్యాలు చేయడం,అభ్యంతరకరమైన పాటలు పాడటం చేయగూడదన్నారు.వినాయక నిమర్జన ఊరేగింపును ఐక్యత,సామరస్య భావంతో తోటి నిర్వాహకులతో గొడవలకు పోకుండా ముందుకు సాగాలని సూచించారు. విద్యుత్తు తీగల వద్ద నిర్వాహకులు జాగ్రత్తలు వహించాలన్నారు.ప్రాణం ఎంతో విలువైనదని,తల్లిదండ్రుల,భార్య పిల్లల ఆశలను దూరం చేయకూడని,నిర్వాహకులు అప్రమత్తంగా నిమర్జన వేడుకలు సంపూర్తి చేసుకోవాలని గోపిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి సూచించారు.

## కలెక్టర్ కుమార్ దీపక్ తో సమావేశమైన మందమర్రి జిఎం.రాధాకృష్ణా



**మందమర్రి,సెప్టెంబర్04(సూర్యరేఖ)**సింగరేణి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎన్.రాధాకృష్ణ గురువారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.జిల్లా కలెక్టరేట్ ఛాంబర్ లో గురువారం కలెక్టర్ తో సమావేశమైన జిఎం.రాధాకృష్ణ మందమర్రి సింగరేణి ఏరియాలోని కెకె ఓసి ఆర్అండ్ ఆర్, భూసేకరణ వంటి సమస్యలపై కలెక్టర్ తో చర్చించారు.

## శ్రీసిద్ధి వినాయక మండలిలో చివరి రోజు విశిష్ట పూజలు..



**మంచిర్యాల,సెప్టెంబర్ 04(సూర్యరేఖ)** టీఎన్జీవోస్ హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పర్యావరణహిత వినాయక మండలి వద్ద గురువారం ఘనంగా విశిష్ట పూజలు నిర్వహించారు.అనంతరం సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో శుక్రవారం ఉదయం పూట నవరాత్రి పూజలు అందుకున్న వినాయక లడ్డు,కలశం వేలం పాట దాతలకు సన్మాన కార్యక్రమం,అనంతరం ప్రత్యేకమైన ఏకరూప దుస్తులు ప్రకృతి మిత్ర పదార్థాలతో అలంకరించిన వాహనంతో శోభయాత్ర నిమజ్జనం కార్యక్రమ ఉంటుందని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి,ఉత్సవ కార్యనిర్వాహక అధ్యక్షులు గుండేటి యోగేశ్వర్ తెలిపారు. కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమంలో అధిక సంఖ్యలో 500 పైగా భక్తులు పాల్గొన్నారు.ప్రతిరోజు నిత్య అన్నదానం, నిత్య అల్పాహర దానం,వివిధ సేవా కార్యక్రమాలు, పూజలు,సాంస్కృతిక కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కమిటీ తరపున ధన్యవాదాలు తెలిపారు.పర్యావరణహిత అకుడొప్పలు,స్టీలు పల్లాలలో,స్టీలు గ్లాసుల్లో,ఆకు రద్దీ కాగితం ప్లేట్లలో, ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ బాధ్యులు పొన్నమల్లయ్య,సైండ్ల మొండయ్య, కస్తూరి నాగేశ్వర్,భూముల రామ్మోహన్ హబీబ్ హుస్సేన్,శ్రీపతి బాబు రావులు కార్యవర్గ సభ్యులు, స్థానిక భక్తులు,ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాకేష్ శెట్కార్ జన్మదిన వేడుకలు






**నాగల్ గిద్ధ,సెప్టెంబర్04(సూర్యరేఖ)** కరస్గుత్తిలో గ్రామంలో నాగల్ గిద్ధ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాణిక్ రావు పటేల్ ఆధ్వర్యంలో నవయువతరానికి మార్గదర్శకుడు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాకేష్ శెట్కార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను,బ్రేడ్ పంపిణి చేసి అంబేద్కర్ విగ్రహం కూడలి వద్ద కేక్ కాట్ చేసి సంబరలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ శ్రీకాంత్,యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సచిన్ పటేల్,అబ్దుల్ రహీం, ఎస్టి సెల్ అధ్యక్షుడు నారాయణ జాదవ్,శేరి దామర్ గిద్ధ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శరుణప్పా,ఎస్గి పండరి,దళిత సంఘాల నాయకులు గణపతి తదితరులు పాల్గొన్నారు.

# వందేళ్లలో రాని భారీ వరద వచ్చింది.. ప్రజలను సంపూర్ణంగా ఆదుకుంటాం..

**కోడంగల్ తో సమానంగా కామారెడ్డి అభివృద్ధి.**
**ప్రతిపాదనలు సిద్ధం చేయాలి..**
**వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు ఊరట.. పరిహారంపై సీఎం రేవంత్ కీలక ఆదేశాలు..**



**కామారెడ్డి,సెప్టెంబర్04(సూర్యరేఖ)** వందేళ్లలో ఎప్పుడూ రానంత వరద కామారెడ్డిలో వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.ఇవాళ ఆయన భారీ వర్షాలతో అతలాకుతలమైన కామారెడ్డి జిల్లాలో పర్యటిస్తున్నారు.ఈ సందర్భంగా వరద బాధితులతో ఆయన మాట్లాడుతూ...వర్షాల కారణంగా నష్టపోయిన ప్రతి ఒక్కరిని ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసానిచ్చారు.వందేళ్లలో ఎప్పుడూ రానంత వరద వచ్చిందని అన్నారు. ఎమ్మెల్యే మదన్‌మోహన్ ప్రజలకు అండగా నిలిచి ఆస్తి,ప్రాణ నష్టం జరగకుండా చూశాడని ప్రశంసించారు.కష్టం వచ్చినపుడు అండగా నిలబడే వాడే నిజమైన నాయకుడని కామెంట్ చేశారు. రాబోయే రోజుల్లో ఏ విపత్తు వచ్చిన ప్రజలకు తోడుగా ఉండాలని నాయకులకు సూచిస్తున్నా అని అన్నారు.వరదల కారణంగా జిల్లా వ్యాప్తంగా మైనర్, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు.వరదల సమయంలో ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లడం వల్ల ప్రాణ నష్టం తగ్గిందని సీఎం తెలిపారు.కామారెడ్డి ప్రాంతంలో ప్రజా ప్రతినిధులు సమస్యరాగానే అందుబాటులోకి రావడం వల్ల నష్టం తగ్గిందని అన్నారు.వరద ముప్పు రాగానే ఇంచార్జ్ మంత్రివర్యులు సీతక్క,సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే ఎంపీ ఇతర ప్రజాప్రతినిధులు నీటిపారుదల రెవెన్యూ, పోలీస్,ఆర్ బీ పంచాయతీరాజ్ వివిధ శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ ప్రజలను ఆదుకునేందుకు కృషి చేశామని అన్నారు. పోచారం ప్రాజెక్టు వరదలకు తట్టుకుని నిలబడి ప్రజల ప్రణాలను కాపాడిందని తెలిపారు. తక్షణమే ఆ ప్రాజెక్టుకు తాత్కాలిక మరమ్మతులు చేశామని గుర్తు చేశారు. ప్రత్యక్షంగా ప్రజలు పడుతున్న కష్టాలు కష్టాలు జరిగిన నష్టాన్ని చూసేందుకే కామారెడ్డి జిల్లాలో పర్యటిస్తున్నానని తెలిపారు.భవిష్యత్తులో వరదతో నష్టం జరగకుండా శాశ్వతంగా సమస్యను పరిష్కారం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించాని అన్నారు. పంట పొలాల్లో ఇసుక మేటలు తొలగించుకునేందుకు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తామని రైతాంగానికి హామీ ఇచ్చారు.త్వరలోనే పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారాన్ని అందజేస్తామని పేర్కొన్నారు. దెబ్బతిన్న రహదారులు ప్రాజెక్టులకు మరమ్మతులు చేసేందుకు కావాల్సిన నిధులు వెంటనే విడుదల చేస్తామని తెలిపారు.ఈ పర్యటనలో ముఖ్యమంత్రి వెంట నిజామాబాద్ ఇంచార్జి మంత్రి వర్యులు దనసరి అనసూయ (సీతక్క),ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ,పిసిసి చీఫ్,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్,కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి,రాష్ట్ర ఉన్నతాధికారు,ప్రజాప్రతినిధులు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు

# శాంతియుత వాతావరణంలో పండుగ వేడుకలు జరుపుకోవాలి




**మంచిర్యాల ఏసీపీ ప్రకాష్,జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు**

**మంచిర్యాల,సెప్టెంబర్04(సూర్యరేఖ)**శాంతియుత వాతావరణంలో పండుగ వేడుకలను జరుపుకోవాలని మంచిర్యాల ఏసీపీ ప్రకాష్,జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.జిల్లా కేంద్రంలోని వంద ఫీట్ల రోడ్డులో గల అంజనీ పుత్ర రియల్ ఎస్టేట్స్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారిని అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్,మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి వారిని ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు.ఈ సందర్భంగా మంచిర్యాల ఏసీపీ ప్రకాష్,జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా పండుగలు ఆధ్యాత్మికంగా శాంతియుత మార్గంలో నిర్వహించుకోవాలని అన్నారు.ఐక్యతతో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా వినాయక చవితి నవరాత్రోత్సవాలను నిమజ్జనోత్సవాన్ని నిర్వహించుకోవాలన్నారు. అనంతరం అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్,మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి మాట్లాడుతూ...సామాజిక సేవలో ఆంజనేపుత్ర ఎల్లప్పుడూ ముందుంటుదన్నారు.ఈ కార్యక్రమంలో ఆంజనీ పుత్ర సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్,లు సూరినేని కిషన్,కాసర్ల సదానందం డైరెక్టర్లు,స్థానిక సీఐ,ఎస్సైలు, తదితరులు పాల్గొన్నారు.

# రామాయంపేటలో మున్సిపల్ పనులపై అసిస్టెంట్ డైరెక్టర్ పర్యవేక్షణ



**రామాయంపేట,సెప్టెంబర్ 04(సూర్యరేఖ)** రాష్ట్ర మున్సిపల్ కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ జోష్ణ గురువారం రామాయంపేట మున్సిపల్ పట్టణాన్ని సందర్శించారు.వంద రోజుల ప్రణాళికలో భాగంగా పట్టణంలో చేపట్టిన శానిటేషన్ పనులు, వాటర్ ట్యాంకుల సంరక్షణ,హరితహారం నర్సరీ, పార్కులు,వాల్ పెయింటింగ్ పనులను ఆమె సమగ్రంగా పరిశీలించారు.అదేవిధంగా డ్వాక్రా మహిళా సంఘాలు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై కూడా సమీక్ష నిర్వహించారు.

**ప్రజల అభిప్రాయాలు..**

పట్టణ ప్రజలు ఈ సందర్శనపై హర్షం వ్యక్తం చేశారు. స్థానిక వ్యాపారి రమేష్ మాట్లాడుతూ... “ఇటీవలి కాలంలో శానిటేషన్ పనులు కొంత మెరుగుపడ్డాయి. అధికారులు ఇలాగే తరచుగా పర్యవేక్షిస్తే పట్టణం మరింత శుభ్రంగా ఉంటుందన్నారు.మరోవైపు గృహిణి లక్ష్మి మాట్లాడుతూ... “హరితహారం నర్సరీ ద్వారా మొక్కలు అందుబాటులో ఉండడం మాకు ఉపయోగకరంగా ఉంది.ఈ కార్యక్రమాలు కొనసాగితే పట్టణ వాతావరణం మరింత పచ్చదనంగా మారుతుంది” అన్నారు.


**స్థానిక నాయకుల వ్యాఖ్యలు..**

మాజీ మున్సిపల్ చైర్మన్ జితేందర్ గౌడ్ మాట్లాడుతూ...“మున్సిపల్ అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించిన అసిస్టెంట్ డైరెక్టర్ సూచించిన మార్గదర్శకాలు భవిష్యత్తులో పట్టణ రూపురేఖలు మార్చుతాయి.ఈ పనుల్లో స్థానిక ప్రజలు కూడా భాగస్వాములు కావాలన్నారు. వార్డ్ కౌన్సిలర్ హైమద్ మాట్లాడుతూ..“డ్వాక్రా గ్రూపులు చేపడుతున్న చిన్న స్థాయి పనులు కూడా పట్టణ శుభ్రతకు తోడ్పడుతున్నాయి.వీటిని ప్రోత్సహించాలన్నారు.

**అధికారులు హామీ..**

ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ ఎం.దేవేందర్ మాట్లాడుతూ...“శానిటేషన్, హరితహారం,ప్రజా సౌకర్యాల మెరుగుదల కోసం మున్సిపల్ సిబ్బంది మరింత శ్రమిస్తారు.రాష్ట్ర స్థాయి అధికారుల సూచనల ప్రకారం చర్యలు తీసుకుంటాము” అని హామీ ఇచ్చారు.

## కార్వాన్ ఉప్పర్ బస్తీలోని గణేష్ కు దేవర శ్రీనివాస్ ఘనంగా పూజలు,అన్నదానం.



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్04(సూర్యరేఖ)**కార్వాన్ ఉప్పర్ బస్తీలో వినాయక చవితి పండుగను పురస్కరించుకుని గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుకుంటున్నారు.వినాయక మండపంలో భారీ ప్రతిమను ప్రతిష్ఠించి వైభవంగా నిర్వహించిన పూజోత్సవాలల్లో బీజేపీ అనుబంధ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర శ్రీనివాస్ పాల్గొని లంబోదరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి,అన్నదానం చేశారు.ఉప్పర్ బస్తీ ప్రాంతంలోని పరిసర ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తులు ఏకదంతుడిని దర్శించుకుని అన్నప్రసాదాలు స్వీకరించారు.

## డివిజనల్ ఫారెస్ట్ అధికారితో మందమర్రి జిఎం. రాధాకృష్ణా సమావేశం..




**మందమర్రి,సెప్టెంబర్ 04(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా డివిజనల్ ఫారెస్ట్ అధికారి (డిఎఫ్ఓ)శివ ఆశిష్ సింగ్ (ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్)ను మందమర్రి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ గురువారం కలెక్టర్ సముదాయ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా మందమర్రి సింగరేణి ఏరియా రామకృష్ణాపూర్‌లోని ఆర్కే.ఓ.సి ఫారెస్ట్ ల్యాండ్ డైవర్షన్ గురించి ఇరువురు చర్చించారు.

## స్వయం శక్తితో ఎదగాలి..

**జేబీకే స్మార్ట్ బజార్ ను ప్రారంభించిన అందేలా శ్రీరాములు**



**జల్ పల్లి,సెప్టెంబర్04(సూర్యరేఖ)** బిజెపి కార్యకర్తలు స్వయం శక్తితో ఎదగాలని రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందేలా శ్రీరాములు అన్నారు.మహేశ్వర నియోజకవర్గం జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామకాలనీలో గురువారం గణేష్ చించోలే నూతన జేబీకే స్మార్ట్ బజార్ ప్రారంభోత్సవానికి అందేలా శ్రీరాములు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా అందేలా శ్రీరాములు గణేష్ చించోలేకి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ మాజీ ఎంపీటీసీ కపిల్ గౌడ్,మాజీ కౌన్సిలర్ ప్రశాంతి శ్రీధర్ గౌడ్,జల్ పల్లి బిజెపి అధ్యక్షులు మనోజ్ కుమార్,అసెంబ్లీ బిజెపి కన్వీనర్ సంతోష్,బడంగ్పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,బిజెపి కార్యదర్శి షేర్ సింగ్,బీజేవైఎం నాయకులు గోడ హరికృష్ణ,స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలను సందర్శించిన అందేలా శ్రీరాములు



**జల్ పల్లి,సెప్టెంబర్04(సూర్యరేఖ)** జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామకాలనీలోని నవ యువక్ మండల్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథుని మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందేలా శ్రీరాములు యాదవ్ దర్శించుకుని,పూజలు నిర్వహించారు.ఆయనతోపాటు జల్ పల్లి మున్సిపాలిటీ బీజేపీ కార్యదర్శి షేర్ సింగ్ యోగి,బీజేవైఎం నాయకులు బోడ హరికృష్ణ,మండప కమిటీ సభ్యులు, తదితరులు ఉన్నారు.

# జయశంకర్ వ్యవసాయ వర్సిటీకి ఎన్ఐఆర్ఎఫ్ 2025లో 24వ ర్యాంక్-గత ఏడాదితో పోలిస్తే 13 ర్యాంకుల మెరుగుదల

**ప్రభుత్వ మద్దతు,సిబ్బంది కృషి ప్రధాన కారణాలు..**
**ఉపకులపతి అల్దాస్ జానయ్య**



**రాజేంద్రనగర్,సెప్టెంబర్04(సూర్యరేఖ)** దేశంలోని అన్ని విశ్వవిద్యాలయాల పనితీరుపై భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వశాఖ నిర్వహించిన సర్వే నివేదిక ఎన్ఐఆర్ఎఫ్ (జాతీయ సంస్థాగత ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్)2025 గురువారం విడుదల అయ్యింది. ఈ జాబితాలో దేశంలోని అన్ని వ్యవసాయ,వ్యవసాయ అనుబంధ విశ్వవిద్యాలయాలు,సంస్థల జాబితాలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం 24వ ర్యాంక్ ను సాధించింది. 2015లో పిజెటిఎయు ఆరవ ర్యాంక్ సాధించగా, 2023లో ఆర్యాంక్ 37కు పడిపోయింది. ఇప్పుడు పనితీరు మెరుగుపరుచుకుని 24ర్యాంకు సాధించిందని పిజెటిఎయు ఉపకులపతి అల్దాస్ జానయ్య వివరించారు. దక్షిణాదిలోని అన్ని వ్యవసాయ,వ్యవసాయ అనుబంధ విశ్వవిద్యాలయాలు,సంస్థల్లో 4వ స్థానంలో పిజెటిఎయు నిలవడం గర్వకారణమని జానయ్య అన్నారు. 10 నెలల క్రితం తాను పిజెటిఎయు ఉపకులపతిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత విశ్వవిద్యాలయ ర్యాంకింగ్ మెరుగుదలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అనేక కార్యక్రమాలు చేపట్టడం వల్ల ఈ ఏడాది ర్యాంకు మెరుగుపడిందని ఆయన తెలిపారు. విశ్వవిద్యాలయం పరిధిలో ప్రత్యేకంగా 4 ఆధునిక పరిశోధన కేంద్రాలు ప్రారంభించానన్నారు. మానవ రహిత వ్యవసాయమే ధ్యేయంగా డిజిటల్ టెక్నాలజీ వినియోగం పెంపునకు సెంటర్ ఫర్ డిజిటల్ అగ్రికల్చర్ ను,సహజ వనరులు,పర్యావరణ పరిరక్షణ పరిశోధనలకు గాను సెంటర్ ఫర్ నేచురల్ రిసోర్స్ అండ్ ఎన్విరాన్మెంట్ ను,అదేవిధంగా సెంటర్ ఫర్ సస్టైనబుల్ అగ్రికల్చర్ సిస్టమ్స్ ను,అలాగే బోధన,బోధనేతర సిబ్బందిలో నైపుణ్యాల పెంపుదలకి సెంటర్ ఫర్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా సహజ వనరుల పరిరక్షణ,యూరియా, ఇతర రసాయన ఎరువుల వినియోగం తగ్గింపు,నీటి సమర్థ యాజమాన్యం వంటి ముఖ్యమైన అంశాలపై రాష్ట్రవ్యాప్తంగా "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు"అనే వినూత్న కార్యక్రమాన్ని అమలు చేసి సుమారు 1200 గ్రామాల్లో 1,20,000 మంది రైతులని శాస్త్రవేత్తలు ప్రత్యక్షంగా కలిసి ఆ అంశాలపై అవగాహన కల్పించారని జానయ్య వివరించారు. అలాగే సుమారు11వేల గ్రామాల్లో ఎంపిక చేసిన అభ్యుదయ రైతులకి నాణ్యమైన 40 వేల విత్తన కిట్లను పంపిణీ చేశామని జానయ్య పేర్కొన్నారు. సామాన్యులకి,గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు వ్యవసాయ విద్యను చేరువ చేయాలన్న ఉద్దేశంతో సీట్లను పెంచి,ఫీజులు తగ్గించామని,వ్యవసాయ కూలీల పిల్లలకు ప్రత్యేక సీట్లు కేటాయించామని జానయ్య వివరించారు. అలాగే అనేక జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో ఒప్పందాలు చేసుకొని విస్తృత పరిశోధనలు చేపట్టామని జానయ్య తెలిపారు. భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసిఎఆర్),రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,వ్యవసాయ కార్యదర్శి ఎం. రఘునందన్ రావు,ల నిరంతర మార్గదర్శకత్వం, తోడ్పాటుతో ఈ ర్యాంకు సాధించగలిగామన్నారు. అదేవిధంగా బోధన,బోధనేతర సిబ్బంది,విద్యార్థుల కృషి,తోడ్పాటు ర్యాంకుల పెరుగుదలకు దోహదం చేసిందని జానయ్య అన్నారు. వారందరికీ ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో 2026లో 10వ ర్యాంకు,2027లో 5వ ర్యాంకు సాధిస్తామని అల్దాస్ జానయ్య ధీమా వ్యక్తం చేశారు.

## శ్రీలలిత పరమేశ్వరి మాత ఆలయంలో కార్యనిర్వాహణాధికారిగా బాధ్యతలు స్వీకరించిన పెద్దిగారి శ్రీకాంత్



**హైదరాబాద్,సెప్టెంబర్04(సూర్యరేఖ)** దేవాదాయశాఖ కమీషనర్ వారి ఉత్తర్వుల ప్రకారం మల్కాజ్గిరి ఆనంద్ బాగ్ లోని శ్రీలలితా పరమేశ్వరి మాత ఆలయంలో కార్యనిర్వహణాధికారిగా పెద్దిగారి శ్రీకాంత్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో ఈవో వెంకన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దిగారి శ్రీకాంత్ మాట్లాడుతూ...ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తానని వెల్లడించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాటు చేసేందుకు కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యనిర్వాణాధికారిగా బాధ్యతలు చేపట్టిన పెద్దిగారి శ్రీకాంత్ ను ఆలయ కమిటీ ప్రతిదులు ఘనంగా సత్కరించి అభినందన తెలియజేశారు.

## గణేష్ నిమజ్జనంలో భవిష్య స్కూల్ సందడి..



**జల్ పల్లి,సెప్టెంబర్04(సూర్యరేఖ)** జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామకాలనీ భవిష్య స్కూల్ లో ప్రతిష్టించిన గణనాథుని నిమజ్జనంలో స్కూల్ విద్యార్థులు,ఉపాధ్యాయులు భక్తి పాటలతో సందడి చేశారు. భవిష్య స్కూల్ లో ప్రతిష్టించిన గణనాథునికి స్కూల్ కరస్పాండెంట్ రాఘవేందర్ రెడ్డి గురువారం ఉదయం పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు సాంప్రదాయ దుస్తులు ధరించి భక్తి పాటలతో మళ్లీ రావయ్య గణపయ్య అంటూ, గణనాథుని నామస్మరణతో జల్ పల్లి చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ శిల్ప,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.


## బాలాపూర్ గణనాధుని సన్నిధిలో బొమ్మ మహేష్ కుమార్ గౌడ్



**జల్ పల్లి,సెప్టెంబర్04(సూర్యరేఖ)** బాలాపూర్ బడాగణనాధుని టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్ గణనాధుని సన్నిధిలో టిపిసిసి అధ్యక్షులు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి,కంటెస్టెడ్ ఎమ్మెల్యే టిపిసిసి కార్యదర్శి యేలిమేటి అమరేందర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులతో కలిసి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలాపూర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించి,స్వామివారి లడ్డును ప్రసాదించారు.

## డీజేలు వాడితే సీజ్ చేస్తాం..

**సీఐ శ్రీనివాసరావు**




**బెల్లంపల్లి,సెప్టెంబర్04(సూర్యరేఖ)** యువత భక్తి మార్గంలో నడవాలని బెల్లంపల్లి 1టౌన్ సీఐ శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని 17,18వ వార్డు షంసర్ నగర్ బస్సులో యువత గణేష్ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన108 నైవేద్యాల పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని,ఉన్నత చదువుల ద్వారానే యువతకు బంగారు భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. గణేష్ నిమజ్జనంలో తగిన జాగ్రత్తలు పాటించాలని,డీజేలు వాడితే సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ సంఘటన యువతలో నిజమైన భక్తి,అభిమానం పెంచే దిశగా తీసుకున్న చర్యగా భావిస్తున్నారు.

## నెహ్రూ యూత్ ఆధ్వర్యంలో విఘ్నేశ్వరుడికి 54 ప్రసాదాల సమర్పణ..



**మందమర్రి,సెప్టెంబర్04(సూర్యరేఖ)** వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని నెహ్రూయూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకుని మండపంలో గురువారం చివరి రోజున భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి,గణనాధునికి నైవేద్యంగా 54 ప్రసాదాలను సమర్పించారు. ప్రతీ ఇంటి నుండి మహిళలు భక్తిశ్రద్ధలతో నిష్టతో స్వయంగా తయారు చేసిన పులిహోర,తీపి లడ్డు,కారపు వంటకాలు, పండ్లు,వివిధ రకాల ప్రసాదాలను లంభోదురిడికి నైవేద్యంగా సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. అనంతరం భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండపం కమిటీ సభ్యులు చిట్టంపల్లి శ్రీనివాస్,చెప్పాల రమేష్,సాదుల విద్యాసాగర్, రంజిత్ కొమ్ము అనిల్,సుధాకర్,పోలు నరేష్,సాగర్, మనోజ్,పవన్,సన్నీ,స్థానిక భక్తులు పాల్గొన్నారు.

## ఎల్ఈడి బల్బులు అందజేత



**నిజాంపేట,సెప్టెంబర్04(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని మాల గల్లీలో విద్యుత్ దీపాలు లేక గల్లి వాసులు ఎన్నో రోజుల నుండి చీకట్లో మగ్గుతున్నారని నవతెలంగాణ రిపోర్టర్ బండారి చంద్రయ్య ప్రముఖ సంఘ సేవకులు గట్టు ప్రశాంత్,కు తెలుపగా ఆయన వెంటనే స్పందించి ఎల్ఈడి బల్బులను అందజేయడం జరిగింది. వెంటనే స్పందించి ఎల్ఈడి బల్బులను అందజేసిన సంఘ సేవకులు ప్రశాంత్ కు నిజాంపేట మాల కులస్తుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. అతి చిన్న వయస్సులోనే సంఘ సంఘ సేవ చేయడం పేదలకు, అనాధలకు మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న ప్రశాంత్,ను మండల ప్రజలు అభినందించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ...నేను సంపాదించిన దాంట్లో కొంత పేద ప్రజల కోసం ఖర్చు చేస్తున్నానని అన్నారు.

# రూ.52 వేలకు పలికిన హనుమాన్ టెంపుల్ గణేష్ లడ్డూ

**శంషాద్దీన్ పూర్ గ్రామంలో పోటాపోటీ వేలంలో లడ్డూ కైవసం చేసుకున్న ఆందోల్ నియోజకవర్గం గొల్ల కురుమ సంఘం అధ్యక్షులు నాగభూషణం కురుమ**




**అందోల్,సెప్టెంబర్04(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం శంషాద్దీన్ పూర్ హనుమాన్ టెంపుల్ లో ప్రతిష్టించిన వినాయకుని తొమ్మిది రోజులు అఖండ పూజలు అందుకున్న గణనాథుని లడ్డూను వేలం వేయడం జరిగింది. ఈ వేలంపాటలో ఆందోల్ నియోజకవర్గం కురుమ సంఘం అధ్యక్షులు నాగభూషణం కురుమ పోటాపోటీగా వేలం పాటలో యాభై రెండు వేల రూపాయలకు లడ్డూను క్రైస్తవం చేసుకున్నాడు. నాగభూషణం తన చిన్నతనం నుండి కూడా తెలంగాణ పోరాటంలో సకజనుల సమ్మెలో ఎంతోమంది అమరుల త్యాగాలను చూసిన గొప్ప వ్యక్తి ఆయనకు ఆనాటి నుండి కూడా ఇప్పటివరకు దైవభక్తి అంటే చాలా ఇష్టం అని గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. అలాగే గ్రామ పెద్దలు, యువకులు,నాగభూషణం కుటుంబానికి ఆ దేవుడు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు పిల్లాపాపలతో సుఖసంతోషాలతో చల్లగా చూడాలని ఆ గణనాధుని వేడుకున్నారు. లడ్డును నాగభూషణం కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. వేలంపాట అనంతరం భక్తి శ్రద్ధలతో ఆటపాటలతో పురవీధుల గుండా ఊరేగింపుగా నిమజ్జనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

# సమస్యల వలయంలో బొమ్మన్ పాడు గ్రామం





**నారాయణపేట,సెప్టెంబర్04(సూర్యరేఖ)** నారాయణపేట మండల పరిధిలోని బొమ్మన్ పాడు గ్రామంలో సిసి రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ లేక పోవడంతో మట్టి రోడ్లన్నీ గుంతలు పడి బురదమాయంగా మారినాయి,ప్రజలు ఇండ్ల నుండి బయట తిరగలేని పరిస్థితి ఏర్పడిందని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండమీది బలరాం విమర్శించారు. గురువారం గ్రామంలో పలు వీధులలో పర్యటించి, ప్రజలతో ముచ్చటించి,సమస్యలను తెలుసుకున్నారు. గ్రామంలో ఏ వీధి చూసినా బురదమయంతో నడవలేని స్థితిలో ఉన్నాయని,గ్రామంలో అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. బొమ్మన్ పాడు గ్రామం స్టేజి నుండి గ్రామం మీదుగ కంసాన్ పల్లి గ్రామము వరకు బీటీ రోడ్డు పూర్తిగా దెబ్బతిని గుంతలమయంగా మారింది. బొమ్మన్ పాడ్ గేటు నుండి అమ్మిరెడ్డిపల్లి గ్రామం వరకు బీటిరోడ్డు మంజూరైనప్పటికి పనులు పూర్తిచేయట్లేదు. దీనివల్ల ప్రమాదాల బారీన పడే పరిస్థితి ఉందని అన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడుకున్న వినతి పత్రం పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నారాయణపేట జిల్లా నాయకులు గుండెగారి దస్తప్ప,అంతన్ గారిబలరాం,బొమ్మన్ పాడ్ గ్రామ నేతలు వగ్గు బాలప్ప రాములు పటేల్ శ్రీనివాసులు,అబ్దుల్, కనకప్ప గన్నప్ప ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలు చదివితే కుటుంబంతో పాటు సమాజం అభివృద్ధి చెందుతుంది







## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట,సెప్టెంబర్04(సూర్యరేఖ):**గురువారం మక్తల్ లోని కస్తూర్ బాగాంధీ పాఠశాల బాలికల గురుకుల పాఠశాలలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా పాఠశాల నిర్వహణరికార్డు లు, స్టాక్ రూమ్,వంటగది,మరుగుదొడ్లు,తదితర వాటిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వంటగదిని పరిసరాల పరిశుభ్రత నాణ్యమైన కూరగాయలు వాడాలన్నారు.అలాగే వంట సామాగ్రి స్టాక్ రూమ్ పరిశీలించి ప్రతిరోజు పరిశుభ్రమైన వంటను తయారుచేసి కమిటీ పరిశీలించాకే విద్యార్థినులకు వడ్డించాలన్నారు. మెనూ బోర్డును పరిశీలించారు. పాఠశాలలో బోధనా విషయంలో ఉపాధ్యాయులు సబ్జెక్టు వైస్ గా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలన్నారు.గత ఏడాది పదవతరగతి ఫలితాల కంటే ఈసారి ఇంకా ఎక్కువ శాతం ఫలితాలు వచ్చేలా కృషి చేయాలన్నారు.ప్రభుత్వం ఆడ పిల్లల చదువుకు అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రభుత్వం కల్పించిన వసతి సదుపాయాలను ప్రతి విద్యార్థిని సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులు చదవాలని, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సతీష్ కుమార్ మున్సిపల్ కమిషనర్ శ్రీరాములు పాఠశాలల ప్రత్యేక అధికారి,అధికారులు ఉన్నారు.

# ఉత్తమ విద్యా ప్రమాణాలతో కేజీబీవీలు ముందంజలో ఉండాలి





## అదనపు కలెక్టర్ నగేష్

**రామాయంపేట,సెప్టెంబర్04 (సూర్యరేఖ)** జిల్లాలోని కేజీబీవీలు (కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు)అత్యుత్తమ విద్యా ప్రమాణాలతో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలవాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ సూచించారు.గురువారం ఆయన కోమటిపల్లిలోని కేజీబీవీ రెసిడెన్షియల్ స్కూల్ మరియు కళాశాలను సందర్శించారు. విద్యార్థినిలతో మమేకమై వారి విద్యా సామర్థ్యాలు చదువులో చూపుతున్న కృషిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినిల ప్రతిభను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... "కేజీబీవీలు విద్యా ప్రమాణాల విషయంలో మరింత అభివృద్ధి సాధించి,ఇతర పాఠశాలలకు ఆదర్శంగా నిలవాలి.విద్యార్థినిల ప్రతిభను మరింత మెరుగుపరచే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని పేర్కొన్నారు. తాజా కూరగాయలు,నాణ్యమైన ఆహార పదార్థాలను విద్యార్థినులకు రుచికరమైన మరియు పోషకాహారంతో కూడిన భోజనం అందించాలనే దిశగా సిబ్బందికి సూచనలు ఇచ్చారు.కేజీబీవీ స్కూల్లో విద్య,ఆహార సదుపాయాలను స్వయంగా పరిశీలించిన అదనపు కలెక్టర్ సిబ్బందిని ప్రోత్సహించారు.

# గణనాధుని ఉత్సవాల్లో పాల్గొన్న మైలార్ దేవ్ పల్లి డివిజన్ - 2 అధ్యక్షులు సూరెడ్డి వినయ్ రెడ్డి





**రాజేంద్రనగర్,సెప్టెంబర్04(సూర్యరేఖ)** గణనాధుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మైలార్ దేవ్ పల్లి డివిజన్ -2 అధ్యక్షులు సూరెడ్డి వినయ్ రెడ్డి అన్నారు.గురువారం డివిజన్లోని బుద్వేల్,ఆప్కోకాలనీ,టీఎన్జీఓఎస్,హౌసింగ్ బోర్డ్ కాలనీలలో గణేష్ మండపాలను ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా వినయ్ రెడ్డి మాట్లాడుతూ... గణనాధుని పూజల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ డి.వేణు డి.సుధాకర్ ,పి.రవి కుమార్,ఎండీ ఫిరోజ్,వీబీ విజయ్,జే. ప్రేమ్,జే. విజయ్,జి.గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అక్కన్నపేటలో వినాయక నిమజ్జన శోభాయాత్ర



**రామాయంపేట,సెప్టెంబర్04(సూర్యరేఖ)** రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామంలో సగర గణేష్ యువజన సంఘం ఆధ్వర్యంలో వినాయకుని నిమజ్జన శోభాయాత్ర బుధవారం సాయంత్రం భక్తిశ్రద్ధల మధ్య ప్రారంభమైంది. బుధవారం సాయంత్రం 7 గంటలకు గ్రామంలో ప్రారంభమైన శోభాయాత్రలో భక్తులు జయజయ ధ్వానాలతో పాల్గొన్నారు.వివిధ అలంకరణలతో సంగీత వాద్యాలతో కొనసాగిన శోభాయాత్ర గురువారం సాయంత్రం 5 గంటలకు గ్రామంలోని ప్రసిద్ధ కొచ్చెరువులో ముగిసింది. తదనంతరం వినాయకుడిని ఘనంగా నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో సగర గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,గ్రామస్తులు పాల్గొని విజయవంతం చేశారు.

## నిస్వార్థ నాయకులు హరీష్ రావు..

**డేరింగ్ డ్యాషింగ్ డైనమిక్ నాయకుడు హరీష్ రావు..**

**నర్సాపూర్ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి**



**కొల్చారం,సెప్టెంబర్ 04(సూర్యరేఖ)**కేసీఆర్ కు కుడిభుజంలాంటి హరీష్‌రావు బీఆర్ఎస్ పార్టీకి నిజమైన సంపద ఆయననుబల హీనపరిచేలా వ్యాఖ్యలు చేయడం తెలంగాణకే నష్టం.. కేసీఆర్ చెప్పిన ప్రతిపనిని నిస్వార్థంగా చేసి, కార్యకర్తగా నేతగా ఎమ్మెల్యేగా మంత్రిగా అందరికీ అందుబాటులో ఉంటూ సమర్థవంతంగా పనిచేశారు. కాంగ్రెస్ డొల్లతనాన్ని శాసనసభలో వాదనలతో నిలదీయడం ఆయన ప్రతిభకు నిదర్శనమణి గురువారం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఇలాంటి నాయకుడిపై ఆరోపణలు చేయడం విడ్డూరం,కాంగ్రెస్ కుట్రలకు తోడ్ప డేలా కొన్ని వ్యాఖ్యలు రావడం ప్రజలు గమనిస్తున్నారు.పార్టీ గుర్తు, జెండా రంగు ఉద్యమ మార్గదర్శకంపై బీఆర్ఎస్ ఆవిర్భావానికి ముందే కృషి చేసిన నాయకుడు హరీష్ రావు.పార్టీలో ఏశాఖఇచ్చినా సమర్థవంతంగా నడిపిన వ్యక్తి ఆయన.పార్టీలో ఎవరికైనా కెసిఆర్ మాటే శిరోధార్యం పాలమూరు పర్యటనలో రేవంత్ వ్యాఖ్యలు గర్హనీయమైనవి. టీడీపీతో పోల్చడం అవగాహనారాహిత్యం, అపరిపక్వతనం. శాసనసభలో కాళేశ్వరం పై 30 సార్లు మైక్ కట్ చేసినా,హరీష్ రావు వాదనలతో కాంగ్రెస్‌కు "మూడు చెరువుల నీళ్లు తాగించారు"అని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో ఆరోగ్య శిబిరం, అవగాహన సదస్సు..




**మందమర్రి,సెప్టెంబర్04(సూర్యరేఖ)**పట్టణంలోని పాత బస్టాండ్ మహాత్మజ్యోతి బాపూలే రెసిడెన్షియల్ పాఠశాలలో జిల్లా వైద్యాధికారులు వైద్య శిబిరం,అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్. అనిత,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మందమర్రి మహాత్మపూలే రెసిడెన్షియల్ పాఠశాలలో అలాగే బెల్లంపల్లిలోని మైనారిటీ ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో 51 మంది విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించగా ఇందులో 8మందికి రక్త నమూనాలు ఆడికెట్టుల ద్వారా పరీక్షించగా ఎలాంటి మలేరియా,డెంగ్యూ పాజిటివ్,లు నిర్ధారణ కాలేదని,అదేవిధంగా14 మందికి చర్మ సంబంధిత అలర్జీకి సంబంధించిన చికిత్సలు చేయడం జరిగిందని,ముగ్గురిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకి పంపించి ఐవీ ఫ్లూట్ ద్వారా చికిత్స అందించడం జరిగిందని వైద్యులు తెలిపారు. పాఠశాలలో డ్రైడేతో పాటు వంటశాలను పరిశీలించి, దోమల మందు పిచికారి చేయించారు.పాఠశాలలో విద్యార్థినులకు ఎలాంటి సివియర్ కండిషన్స్ తో లేకున్నప్పటికీ వైద్యాధికారులు మూడు రోజుల పాటు వైద్య శిబిరంలు ఏర్పాటు చేయాలని ఆదేశించినట్లు వైద్యులు వివరించారు.జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులందరూ తమ పరిధిలోని రెసిడెన్షియల్ పాఠశాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు డాక్టర్ రమేష్,డాక్టర్ మానస,జిల్లా మాస్ మీడియా అధికారి బుక్కవెంకటేశ్వర్,ఆర్బిఎస్కె వైద్యులు, వైద్య సిబ్బంది ఆశ ఆరోగ్య కార్యకర్తలు,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


## లింగ వివక్షత లేని సమాజాన్ని నిర్మిద్దాం..

**స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేందర్ గౌడ్.**

**నారాయణపేట,సెప్టెంబర్04(సూర్యరేఖ)** లింగ వివక్ష లేని సమాజాన్ని నిర్మిద్దామని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జిల్లా సంక్షేమాధికారి (ఇంచార్జి) రాజేందర్ గౌడ్ అన్నారు.మహిళాభివృద్ధి,శిశు సంక్షేమశాఖ జిల్లా మహిళాసాధికారత కేంద్రం ఆధ్వర్యంలో ఆదర్శకళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లా డారు.సమాజంలో లింగసమానత్వం లింగవివక్ష వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండడం ప్రతి ఒక్కరిబాధ్యత,అందరికీ సమానమైన హక్కులు భారత రాజ్యాంగం కల్పించిందన్నారు.చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు యాదయ్య బాలల హక్కులు చట్టా ల గురించి అవగాహన కల్పించారు.అలాగే ఆదర్శ కళాశాల కరస్పాండెంట్ పగడాకుల శ్రీనివాసులు మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ బాలికావిద్యపై ప్రత్యేక శ్రద్ధ,లింగ సమానత్వం,బాల్యవివాహాల నిర్మూలనకు బాధ్యతాయుతంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేందర్ గౌడ్,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు యాదయ్య,కరస్పాండెంట్ పగడాకుల శ్రీనివాసులు,జిల్లా ప్రాజెక్టు అసోసియేట్ నరేష్,అధ్యాపకులు శ్రీకాంత్ రమణ,కృష్ణయ్య రవిబాబు రాజశేఖర్,జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ నర్సింహులు,జెండర్ స్పెషలిస్ట్ అనిత భారతి కమ్యూనిటీ ఎడ్యుకే టర్ లక్ష్మీకాంత్,ఛాత్రోపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# దారుణం పాత కక్షలతో ఓ యువకుడి దారుణ హత్య

**రాజేంద్రనగర్,సెప్టెంబర్04(సూర్యరేఖ)** పాత కక్షలతో ఓ యువకుడిని దారుణంగా హత్య చేసిన ఘటన అత్తాపూర్ పోలీస్?స్టేషన్ ముసక్ మహల్ సమీపంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. అనంతరం దుండగులు అక్కడ నుంచి పారిపోయారు.ముసక్ మహల్ నిర్మానుష్య ప్రాంతంలో ఓ యువకుడి మృతదేహాన్ని గురువారం ఉదయం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.కిషన్ భాగ్ కు చెందిన సైఫ్ ఊర్ఫ్ (22),అదే ప్రాంతానికి చెందిన మరో యువకుడు కలిసి హర్షమహల్ నిర్మానుష్య ప్రాంతంలో బుధవారం రాత్రి మద్యం సేవించారు.మద్యం సేవించిన అనంతరం ఇరువురి మధ్య గొడవ జరిగింది.దీంతో గుర్తు తెలియని యువకుడు సైఫ్ ఊర్ఫ్ పై కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు.దీంతో సైఫ్ కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు.అయితే..ఈ దారుణ హత్యకు పాత కక్షలే కారణమా.? అనే విషయాలు తెలియాల్సి ఉంది.సైఫ్ ఊర్ఫ్



మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.హత్య జరిగి 12 గంటలు గడుస్తున్నా



హత్య చేసిన నిందితుని వివరాల కోసం అత్తాపూర్ సీఐ నాగేశ్వరరావు గాలిస్తున్నారని తెలిసింది.ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## రామాయంపేట మండలంలో గుండెపోటుతో యువకుడు మృతి..



**రామయంపేట,సెప్టెంబర్04(సూర్యరేఖ)** రామాయంపేట మండల పరిధిలోని దంతేపల్లి గ్రామంలో గుండెపోటుతో ఓ యువకుడు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే.. దంతేపల్లి గ్రామానికి చెందిన కేసరి నరేష్ (22) గురువారం ఉదయం 6 గంటల సమయంలో ఆకస్మికంగా ఛాతి నొప్పితో కుప్పకూలాడు.వెంటనే కుటుంబ సభ్యులు అతడిని చికిత్స కోసం కామ్రియాల ఆసుపత్రికి తరలిస్తుండగా,మార్గమధ్యంలో ఉదయం 7.30 గంటల సమయంలో దంతేపల్లి శివారులో ఆయన పరిస్థితి విషమించి మృతిచెందాడు. మృతుడు దుర్గయ్య కుమారుడు కాగా, వ్యవసాయ వృత్తితో జీవనం కొనసాగిస్తున్నాడు. నరేష్‌కు భార్య మహేశ్వరి,ఒక పాప ఉన్నారు.ఈ ఘటనపై రామాయంపేట ఎస్సై బాలరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.యువకుడి మృతి గ్రామంలో విషాదాన్ని నెలకొల్పింది.

## గణనాథుడి ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎస్సై దివ్య

**జయశంకర్ భూపాలపల్లి :** గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొత్తపల్లిగోరి మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశుడిని స్థానిక కొత్తపల్లిగోరి ఎస్సై దివ్య దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ నిర్వాహకులు గ్రామస్తులకు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎస్సై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై దివ్య మాట్లాడుతూ... ప్రజలందరి ఐక్యతతో జరిగే వినాయక నవరాత్రి ఉత్సవాలు గ్రామస్తుల ఐక్యతకు, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని తెలిపారు. అందరూ శాంతి, సౌభ్రాతృత్వంతో గణపతి నవరాత్రి ఉత్సవాలను జరుపుకుంటూ, విజయవంతం చేయాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం ఎస్సై దివ్య కు కమిటీ మహిళా సభ్యులు చిరిపోతుల లక్ష్మీ, బిళ్ల రజిత, పనాస రమ, కానిగంటి రమ, కసుబోసుల జ్యోతి, పంచగిరి వనమాల తదితరులు శాలువా కప్పి సన్మానం చేశారు.

## పారిశుధ్య నిర్వాహణలో అధికారుల వైఫల్యం





**మణికొండ,సెప్టెంబర్04(సూర్యరేఖ)** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పారిశుధ్య నిర్వాహణలో అధికారులు వైఫల్యం చెందుతున్నారని భారత రాష్ట్ర సమితి మణికొండ యువ విభాగం అధ్యక్షుడు సంగం శ్రీకాంత్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని క్వార్టర్స్ కు సంబంధించిన షేక్ పేట్ కు వెళ్ళే బస్టాండ్ ప్రజల సౌకర్యార్థం చెత్త చెదారం ఉందని,దీంతో పాటు నీరు,కేబుల్ వైర్లు నిండి ఉన్నాయని అన్నారు.దీంతో పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు వివరించారు. అంతేకాకుండా బస్టాప్ స్థానికంగా ఉండటంతో అక్కడకు వచ్చే ప్రయాణికులు తీవ్ర దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నట్లు వివరించారు.నార్సింగ్ వెళ్ళే వైపు బస్టాండ్ పూర్తిగా కుప్పి తొట్టి మాదిరిగా చెత్తతో నిండిపోయిందన్నారు. అధికారులు స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో క్రీడా విభాగం అధ్యక్షుడు భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జన వేడుకలను పరిశీలించిన సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి



**రాజేంద్రనగర్,సెప్టెంబర్04(సూర్యరేఖ)** రాజేంద్ర నగర్ సర్కిల్లోని పత్తికొండలో గణనాధుని నిమజ్జన వేడుకలను శాంతియుతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి అన్నారు.గురువారం ఆయన పత్తికుంట చెరువులో జరుగుతున్న గణేష్ నిమజ్జన ఏర్పాట్లను సమీక్షించడానికి ఆయన హాజరయ్యారు.నవరాత్రుల సందర్భంగా అన్ని ఏర్పాట్లు సమీక్షించి పత్తికొండలో మునుపెన్నడూ లేనట్టుగా చర్యలు తీసుకోవాలని తెలిపినట్లు వివరించారు.అంతేకాకుండా ఎలాంటి అవాంఛనీ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.సామూహిక మజ్జనోత్సవాలను పోటీగా కాకుండా ఆరోగ్యవంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. వినాయక నిమజ్జనోత్సవం సందర్భంగా



అవసరమైన మేరకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని,ప్రజలు నిర్భయంగా వేడుకలను జరుపుకోవాలని తెలిపారు.అదేవిధంగా నిమజ్జనం పూర్తయ్యేవరకు చెరువుల వద్ద ప్రత్యేక బృందాలతో పోలీసు పహారా ఏర్పాటు చేసి అనునిత్యం పర్యవేక్షించాలని సూచించారు ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డిసిపి చింతమనేని శ్రీనివాస్, భాగ్యనగర్ గణేష్ సమితి ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్,ఏసిపి శ్రీనివాస్,జాయింట్ కన్వీనర్ బొక్క బాల్ రెడ్డి,సిఐ క్యాస్ట్రోరెడ్డి,ఉత్సవ సమితి నాయకులు జి.బాబురావు బి.బాలకృష్ణ, ఈ.వేణు గోపాల్,రఘుమారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## చరవాణిలో రోడ్ల సమస్య వివరించగా స్పందించిన కలెక్టర్..



**బెల్లంపల్లి,సెప్టెంబర్04(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలో రహదారులు అధ్వానంగా ఉన్నాయనే "సూర్యరేఖ"పత్రికలో వచ్చిన వార్తపై జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ వెంటనే స్పందించారు. చరవాణి ద్వారా సూర్యరేఖ రిపోర్టర్ సలీం, సమస్యను వివరించగా,కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ రోడ్ల మరమ్మత్తులు తక్షణమే జరగేలా కమిషనర్ కు చెప్పి పనులు చేయిస్తానని హామీ ఇచ్చారు.ప్రజా సమస్యలపై చూపిన ఈ అప్రమత్తత స్థానికుల్లో విశ్వాసాన్ని పెంచింది.కలెక్టర్ కుమార్ దీపక్ ప్రజల పట్ల చూపుతున్న శ్రద్ధను పట్టణ ప్రజలు అభినందిస్తున్నారు.

## బాలాజీనగర్ కాలనీలో భక్తి శ్రద్ధలతో స్త్రీలచే వైభవోపేతంగా గణపతి పూజా మహోత్సవం..



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్04(సూర్యరేఖ)** బాలాజీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 8వరోజు గణపతి పూజా మహోత్సవం సాంస్కృతిక శోభతో సామూహిక శ్రద్ధతో,ముఖ్యంగా స్త్రీలు సమిష్టిగా భక్తితో స్వామి సన్నిధిలో అత్యంత వైభవంగా పూజలు నిర్వహించారు.వేద మంత్రోచ్చారణలతో ప్రారంభమైన పూజలో స్త్రీలు ప్రత్యేకంగా పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత వెలుగులోకి తెచ్చారు.పూజా ఏర్పాట్ల నుంచి అలంకారాలు,భక్తి గీతాల ఆలాపన వరకు చిన్నారులు, బాలికలు,మహిళలు,గురువులు కిరణ్మయి,శ్రీదేవి,మౌనిక గాయత్రి,మాస్టర్ కిడ్స్ మరియు టీచర్స్ ఉత్సవ వేడుకలకు ప్రాణం పోశారు. పూజాసమయంలో ఆలపించిన శ్లోకాలు,నృత్యంతో జోడించిన భరతనాట్యం,కూచిపూడి నృత్యాలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. వేడుకలలో సుమారు 300 మందికి పైగా భక్తులు హాజరైనారు.వారిలో స్త్రీలు అధిక సంఖ్యలో పాల్గొనడం విశేషం.మహిళలు సంప్రదాయ దుస్తులల్లో మంగళహారతులతో అలంకరించిగా,వారు పిల్లలతో కలిసి చేసిన పూజా కృతులు మహోత్సవాన్ని మరింత ప్రత్యేకంగా తీర్చిదిద్దాయి.చిన్నారుల నృత్య,సంగీత ప్రదర్శనలు ఆధ్యాత్మికతకు పండుగల కలయికగా నిలిచాయి.ఈ కార్యక్రమం ద్వారా స్త్రీల భక్తిశ్రద్ధ,వారి నాయకత్వ సామర్థ్యం స్పష్టంగా ప్రతిఫలించింది.వినాయక మహోత్సవం చివర్లో జరిగిన శ్రీగణపతి తీర్థప్రసాదం పంపిణీ కార్యక్రమం కాలనీ వాసుల అందరినీ ఆనందంతో నింపాయి.

## ఫోటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి



**కామారెడ్డి,సెప్టెంబర్04(సూర్యరేఖ)**ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఎల్లారెడ్డి నియోజకవర్గంలో జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం లింగంపేట మండలం,లింగంపల్లి కుర్దును తన తోటి మంత్రివర్గం బృందంతో సందర్శించారు.వర్షాలతో దెబ్బతిన్న పంట పొలాలు,రహదారులు,బ్రిడ్జిలను చూపిస్తూ ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్,ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్శన ద్వారా వర్షాల వల్ల ప్రజలకు కలిగిన ఇబ్బందులను,నష్టాన్ని సీఎం రేవంత్ రెడ్డి నేరుగా అడిగి తెలుసుకున్నారు.బాధితులకు తగిన సహాయం అందించేందుకు ప్రభుత్వం తరపున చర్యలు తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చారు.సీఎం వెంట రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ధనసరి అనసూయ (సీతక్క),పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్,ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్ రావు,జిల్లా ప్రత్యేక అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు,జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్,ఇతర ఉన్నత అధికారులు ఉన్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,